తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఫోన్ ట్యాపింగ్‌కు నియంత్రణ ఎక్కడ!

రాజకీయాల్లో పార్టీల వ్యూహాలు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను, విపక్షాలను కట్టడి చేయడానికి అధికార పార్టీలు ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా మార్చుకుంటున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఫోన్ ట్యాపింగ్‌కు కూలిపోయిన రాజ్యాలు, రాజ్యాధినేతలున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అధికారంలో ఉన్న పార్టీలన్నీ తన బలాన్ని ప్రజాభిమానంతో పెంచుకోవడం కన్నా ప్రత్యర్థుల కదలికలను, వ్యూహాలను ఫోన్ ట్యాపింగ్‌తో తెలుసుకుని కౌంటర్‌గా వ్యూహాలు అమలు చేయడంతో పాటు ప్రత్యర్థులను లేదా తస్మదీయులపై కేసులు పెట్టడం కూడా సరికొత్త రాజనీతిగా కనిపిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను 'టెలిఫోన్ ట్యాపింగ్' కుదిపివేస్తున్నది. గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిజెపిలు 'టెలిఫోన్ ట్యాపింగ్' ను ప్రధాన ఆయుధంగా మార్చుకోవడంతో లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే ప్రధానాంశంగా మారింది. ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. అగ్ర రాజ్యంగా పేరు పొందిన అమెరికాలో 1974లోనే ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేరారోపణ రుజువు కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఇది వాటర్ గేట్ కుంభకోణంగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రకెక్కింది. దేశంలో కూడా గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటకలలో అధికార పార్టీలు తమ ప్రత్యర్థులపై నిఘాను అనధికారికంగా అమలు చేసి అప్రతిష్ఠపాలయ్యారు. ముఖ్యంగా కర్నాటకలో అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే తన ప్రధాన ప్రత్యర్థి దేవగౌడపై టెలిఫోన్ ట్యాపింగ్ చేసి ఆధారాలతో సహా దొరికిపోయి నైతిక బాధ్యతగా రాజీనామా చేశారు. చరిత్రలో ఇలాంటివి అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో జరుగుతున్నా బయటికి వచ్చేవి కొన్ని మాత్రమే. గతంలో ప్రభుత్వాలు, రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఇరుక్కుపోయిన చేదు అనుభవాలున్నా రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌నే ఆయుధంగా మార్చుకోవడం ఆధునిక రాజ్యనీతిగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ రోజుకో మలుపు తిరుగుతున్నది. సీనియర్ పోలీసు అధికారులు సహా అనేక మంది రాజకీయ నేతలు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. అయితే ఇవి సాక్షాధారాలతో ఎలా రుజువు అవుతాయనేది ఇప్పుడే చెప్పలేకున్నా అసలు టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం టెలిఫోన్‌ను ట్యాప్ చేయడం నేరం. దీనికి తగిన శిక్షలున్నాయి. కానీ రాజకీయ నేతలెవరికీ ఈ చట్టం ప్రకారం శిక్షలు పడలేదు. ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ సెక్షన్ 5(2) ప్రకారం ఇతరుల ల్యాండ్ లేదా మొబైల్ ఫోన్ సంభాషణలు వినడం నేరం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తిగా భంగకరం. దేశ రక్షణ, సమగ్రత, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిన అరుదైన సందర్భాలలోనే ట్యాపింగ్‌ను అనుమతిస్తారు. అది కూడా కేంద్ర, రాష్ట్ర హోం సెక్రటరీలు అనుమతించాలి. ట్యాపింగ్‌కు అనుమతి అవసరమనుకుంటే హోం సెక్రటరీలు తొలుత 2 నెలలకే అనుమతిస్తూ ట్యాపింగ్ ఆర్డర్ ఇస్తారు. అది ప్రత్యేక పరిస్థితిలో 6 నెలలకు మించకూడదు. దీనిని నియంత్రించడానికి ప్రత్యేక రివ్యూ కమిటీ కూడా ఉంటుంది. దీనికి తోడు సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో టెలిఫోన్ ట్యాపింగ్ చట్ట అనుమతి దుర్వినియోగం కాకుండా అనేక పరిమితులు కూడా విధించింది. కాని దేశంలో అనేక రాష్ట్రాల్లో ట్యాపింగ్ అనేది అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. నేటి ప్రధాని నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా టెలిఫోన్ ట్యాపింగ్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో ఒక మహిళ టెలిఫోన్‌ను ట్యాప్ చేశారని అప్పట్లో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ట్యాపింగ్‌లో కూడా ఆధునికత చోటు చేసుకున్నది. టెక్నాలజీ పెరుగుదలతో పాటు సంభాషణలు వినే రికార్డు చేసే అత్యాధునిక సామగ్రి ప్రపంచ విపణిలో సులభంగా దొరుకుతున్నది. ముఖ్యంగా ఇజ్రాయెల్ దేశం పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెలిఫోన్ ట్యాపింగ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నదని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నది. కాని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్‌ను నియంత్రించే ప్రత్యేక చట్టాలు ఎవరూ చేయడం లేదు. ట్యాపింగ్ ఆరోపణలు ఆధారాలతో సహా రుజువు కాకపోవడంతో ఎవరికీ శిక్షలు పడడం లేదు. ఈ చట్టం అంటే భయం కూడా ఎక్కడా లేదు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ప్రత్యర్థులపై ట్యాపింగ్ వాడుకోవడం షరా మామూలుగా మారింది. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ పెడ ధోరణులను అరికట్టే విశాల హృదయమున్న పాలకులెవరో చూడాలి.


# తీన్మార్ న్యూస్ ఎఫెక్ట్......

**– స్పందించిన అధికారులు**
**చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన పురపాలక సంఘం**








చలివేంద్రాలు అంబలి కేంద్రాలు కరువయ్యాయి

ఆత్మకూరు, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): రోజుకు రోజుకు ఎండ తీవ్రత భారీగా పెరుగుతున్నందువల్ల గత రెండు రోజుల క్రితం తీన్మార్ వార్త పత్రికలో చలివేంద్రాలు కరువయ్యా అనే శీర్షికకు ఆత్మకూర్ పురపాలక సంఘం స్పందించింది గురువారం రోజు స్థానిక పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మరియు బస్టాండ్ పరిధిలో ఆత్మకూరు పురపాలక సంఘ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ దాహాన్ని తీర్చుకుంటున్నారు.

# మారుతున్న కాలంతో పోటీ పడితేనే విజయాలు సొంతం చేసుకోగలం

**– నేరేడుచర్ల మండల విద్యాధికారి పి.చత్రు నాయక్**



నేరేడుచర్ల, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): ప్రస్తుత పోటీ ప్రపంచంలో కాలానికి అనుగుణంగా పరిగెడితేనే విజయాలు సాధించగలమని మండల విద్యాధికారి పి. చత్రునాయక్ అన్నారు. స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యులిప్స్ అనే అంతర్జాతీయ విద్యారంగ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఎడ్యుకేషన్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాతకాలంలో ఆశ్రమాలలో చెట్ల కింద నుండి ప్రారంభించబడిన విద్యా విధానము రకరకాల మార్పులకు లోనవుతూ నేడు కంప్యూటర్ ఆధారిత బోధనా స్థాయికి చేరుకున్నదని, ఆ పరిజ్ఞానంతోనే నేడు చంద్రయాన్ లాంటి ఉపగ్రహాలని పంపే స్థాయికి భారతదేశం చేరుకున్నదని, కావున విద్యార్థులు పాఠశాల యజమాన్యం వారు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ఉపయోగించుకొని, వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొణతం. సీతారాం రెడ్డి, మాట్లాడుతూ యులిప్స్ అంతర్జాతీయ విద్యా రంగ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 30 పాఠశాలలతో టై అవ్వగా, తమది ఆరవ పాఠశాల అని, 1997 వ సంవత్సరంలోనే నేరేడుచర్లలో మొట్టమొదటిసారిగా శ్రీ సాయి రామ్ టెక్ కంప్యూటర్ అకాడమీ నెలకొల్పి విద్యా, ఉద్యోగ, వ్యాపార,గృహిణులకు కంప్యూటర్ అందించామని, అప్పటినుండి మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తగిన తోడ్పాటును అందిస్తూన్నామని, అందులో భాగంగానే ఎన్ఈపి 2020 విద్యా విధాన అమలుకై డిజిటల్ కంప్యూటర్ బేస్డ్ స్కిల్ డెవలప్మెంట్ ఎడ్యుకేషన్ ను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ప్రస్తుతం కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామని, స్పేస్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్,కంప్యూటర్ సైన్స్ లాంటి వివిధ రకాల 17 లక్ష్యాలను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని ఆయా రంగాలలో ఉన్నతస్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణవేణి హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్



పెబ్బేరు, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలో గురువారం నాడు శ్రీ కృష్ణవేణి హై స్కూల్ నందు విద్యార్థుల చేత సైన్స్ పేరు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేరు పట్టణంలో ఉన్నటువంటి ప్రముఖ డాక్టర్లు ఈ భరత్ కుమార్ రెడ్డి సరోజినీ గహాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బాలరాజు, లక్ష్మీమహాదేవ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అదేవిధంగా రాఘవేందర్ రెడ్డి రాఘవేంద్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొని విద్యార్థులు చేసినటువంటి హార్ట్ మరియు కిడ్నీ లంగ్స్ మరియు బ్లడ్ టెస్ట్ బ్రెయిన్ నాచురల్ ప్యూరిఫైడ్ వాటర్ గురించి సోలార్ లైటింగ్ సిస్టం గురించి రైతులకు సంబంధించిన డ్రిప్ ఇరిగేషన్ గురించి హెల్త్ ఫుడ్ గురించి దళిదాపు 35 ఎక్సిబిట్స్ ను విద్యార్థులు సొంతంగా తయారుచేసి తిలకించడానికి వచ్చినటువంటి ప్రముఖులకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్సరీ నుండి టెన్త్ క్లాస్ దాకా వందకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వచ్చినటువంటి అతిథులు విద్యార్థి విద్యార్థులు చేసినటువంటి ఎక్స్ బిట్ విద్యార్థులు వివరించిన విధానాన్ని అతిథులందరూ కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో వచ్చినటువంటి అతిథులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కరస్పాండెంట్ఎం రాఘవేందర్ గౌడ్, మేమొంట్ తో బహూకరించరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు కాశీ విశ్వనాథ్, వెంకటేష్ గౌడ్, సురేష్, హరీష్, అనిల్, రామకృష్ణ, ఫరూక్, తిరుమలేష్, శశికళ, స్వాతి, మహాలక్ష్మి, పద్మ, జ్యోతి, సుమిత్ర, తేజ, విద్యార్థుల యొక్క పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గో బ్యాక్....

**– డిమాండ్ చేసిన మాదిగ హక్కుల దండోరా**
**– ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గానిపాక ప్రదీప్ మాదిగ**



హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): కడియం కావ్య గో బ్యాక్ అంటూ మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గణిపాక ప్రదీప్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం నాడు హన్మకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలు గా మాదిగలకు రావాల్సిన అన్ని పదవులు లాక్కొని అనుభవించి మాదిగలు రాజకీయంగా ఎదగకుండా అనిచి వేసిన మాదిగ ల శత్రువు కడియం శ్రీహరి వాటితో ఆగకుండా అధికార దాహంతో తో అన్ని పదవులు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీనీ మోసం చేసి మళ్ళీ మాదిగ లకు రావాల్సిన వరంగల్ ఎంపి కాంగ్రెస్ టికెట్ తన కూతురు కావ్యకు ఇప్పించ్చి మళ్ళీ మాదిగ జాతినీ రాజకీయంగా సమాధి చేసే కుట్ర చేస్తున్నారాన్నారు. కాబట్టి కబర్దార్ కడియం శ్రీహరి మీరు ఎన్నికల బరి లో నుండి తప్పుకోకపోతే నీ కూతురు ను వరంగల్ మాదిగ లము అంత కలిసి చిత్తు గా ఓడిస్తము నిన్ను రాజకీయంగా బొంద పెడతా మని హెచ్చరిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన ధనసరి సూర్య



మంగపేట, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): మంగపేట మండల బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గొప్ప సమ్మరావ్ టీచర్ కుమారుడు శశిధర్ వివాహనికి ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ, మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ధనసరి సూర్య ఈ కార్యక్రమంలో మండలం లోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం



టేక్మాల్, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, తంప్లూర్ గ్రామంలో గురువారం నాడు ప్రమాదవశాత్తు గడ్డివాములు పెంటకుప్పలు మంటలు అంటుకుని కాలిపోయిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తంప్లూర్ బైపాస్ రోడ్ లో సెల్ టవర్ పక్కన గల జక్కుల రామయ్య, జక్కుల అంజయ్య ల రెండు గడ్డివాములు మూడు పెంటకుప్పలు మంటలు అంటుకుని కాలిపోయాయి. విషయం గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఫైర్ ఇంజన్ పంపించారు. ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పారు. ఈ ప్రమాదం వల్ల యజమానికి ఒక లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగిందని అంజయ్య మరియు రామయ్య తెలిపారు.

# ఛలో తుక్కుగూడ జనజాతర భారీ బహిరంగ సభ

**– జిల్లా ప్రధాన కార్యదర్శి**
**పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ**



గరిడేపల్లి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో దేశమంతా అమలు పరిచే కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరియు ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఈ మ్యానిఫెస్టోను విడుదల చేయడం జరుగుతుందని కావున ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను సన్మానం

**– చేసిన మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ నూతి సైదులు ముదిరాజ్**



చిట్యాల, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ గా నూతనంగా ఎన్నికైన మెట్టు సాయికుమార్ ను తెలంగాణ ఆర్టీసి ఓఎస్డబ్లుయూ రాష్ట్ర కోశాధికారి & మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ నూతి సైదులు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మత్స్యకారుల సమస్యల గురించి చర్చించి, పరిష్కార దిశగా అడుగులు వేసి, అందరికీ సహకరించాలని కోరారు.

# గోదావరినది కరకట్ట స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): గురువారం గోదావరి నది పరివాహక ముంపు ప్రాంతాలలో కరకట్ట నిర్మాణం కోసం ఏటూరునాగారం మండలం రాంనగర్, కోయ గూడెం, రామన్నగూడెం ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. రాంనగర్ ప్రాంతంలో 102 ఎకరాల స్థలాన్ని 6 కిలోమీటర్ల కరకట్ట నిర్మాణం కోసం 2022లో సర్వే పూర్తి అయ్యిందని, మంగపేట మండలంలో పొదమనూర్ ముంపు ప్రాంతాలకు 2.5 కిలోమీటర్ల నూతన కరకట్ట నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సర్వే 2022 లో పూర్తి అయిన వివరాలు సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట గ్రామంలో మిరప తోటలను సందర్శించారు. ఈ సందర్భం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలానుగుణంగా పంట మార్పిడి చేయాలని సూచించారు.

రైతులకు లాబదాయకమైన పంటాలపై అవగాహన మరియు నాణ్యమైన విత్తనాల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, చీఫ్ ఎగ్జిక్యూటివ్



ఇంజనీర్ విజయ భాస్కర్, ఎస్ ఈ మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చందర్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వేణు, జేఈ, ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ మరియు సూర్యాపేట జిల్లా చెరువులు నింపాలి

**– సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

నేరేడుచర్ల, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): సాగర్ ఆయకట్టు కింద ఉన్న నల్లగొండ మరియు సూర్యాపేట జిల్లాలోని చెరువులను కూడా తాగునీటి అవసరాలకు నింపాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, జిల్లా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

గురువారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత నెలలో కూడా తాగునీటి అవసరాల కోసం సాగర్ నుండి నీరు విడుదల చేసి ఖమ్మం జిల్లాలోని పాలేరు చెరువును మాత్రమే నింపారని, మళ్లీ ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి రోజుకు 5000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తూ పాలేరు చెరువుకే నీరు తరలిస్తున్నారు తప్ప సూర్యాపేట జిల్లాలోని ఏ ఒక్క చెరువును నింపకపోతే భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయని ఏప్రిల్, మే నెలల్లో మనుషులకు మరియు పశుపక్షాదులకు తాగునీరు ఎలా అని ఆయన ప్రశ్నించారు. నేరేడుచర్లలోని సోమవారం చెరువు నింపితే అక్కడ నుంచి కల్లూరు కు కల్లూరు నుంచి పెంచికల్ దిన్న కు అక్కడి నుంచి చింతకుంట్ల మరియు చిల్లిపల్లి చెరువులను అలుగుల ద్వారా నింప వచ్చునిఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నీ నింపవచ్చని తద్వారా కొంతమేరకైనా తాగునీటి లభ్యత ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కల్లూరు చెరువు నింపి చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేస్తే రెండు రోజుల్లోనే ఈ చెర్లన్నీ నిండిపోతాయని ఇలాంటి కరువు మరియు నీటికి కటకట



అయినప్పుడు ఆ మేజర్ ఉపయోగపడుతుందని తక్షణమే చెరువు కట్టకు మేజర్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సాగరు నుంచి తాగునీరు విడుదల చేస్తారని ప్రభుత్వం ప్రకటించగానే ఈ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషించారని కానీ సూర్యాపేట జిల్లా దాటి 100 కిలోమీటర్ల ఆవల ఉన్న పాలేరు చెరువు నింపడంకోసం ఇక్కడ పోలీసు పహారా పెట్టి మరీ దౌర్జన్యంగా నీళ్ళను తరలించకపోతుంటే ఇక్కడి ప్రజల కడుపులు మండిపోతున్నాయని ఇప్పటికైనా ఈ జిల్లా శాసనసభ్యులు జోక్యం చేసుకొని ప్రభుత్వాన్ని ఒప్పించి ఈ ప్రాంత చెరువులను నింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఉదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమ్రరాజు వెంకట్, సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్, తదితరులు ఉన్నారు.

# బెల్లం అమ్మకాలకు అనుమతులు ఇవ్వాలి

**– పండుగలను సోదర భావంతో జరుపుకోవాలి**

**– టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్**


దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): ఉగాది మరియు రంజాన్ పండుగ సందర్భంగా బెల్లంతో నైవేద్యం, సేమ్యాలు భక్షాలు తదితర తీపి వంటకాలు చేస్తారని బెల్లం అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని వర్తక సంఘం ఆధ్వర్యంలో వ్యాపారస్తులు కేశం నాగరాజు గౌడ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని సిఐ రమేష్ రెడ్డి మరియు ఎస్సై కృష్ణకాంత్ లతో సమావేశమై బెల్లం అమ్మకాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు వివరాలను నమోదు చేసుకుని ఒక కేజీ ప్రకారం బెల్లం అనుమతులను ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, నాయకులు పరమేష్, రహమతుల్లా, తులసిరాజు యాదవ్, నల్గొండ శ్రీనివాసులు, వర్తక సంఘం అధ్యక్షులు ఏపూరి యాదగిరి శెట్టి, ప్రధాన కార్యదర్శి షాకీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాపారస్తులు ఉన్నారు.

# రాష్ట్ర బిజెపి యువమోర్చా లీగల్ సెల్ కన్వీనర్ గా పగడాల శ్రీశైలం

**– ఉత్తర్వులు జారీ చేసిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బిజెపి యువమోర్చ బిజెవైఎం లీగల్ సెల్ కన్వీనర్ గా రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, తక్కళ్లపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పగడాల శ్రీశైలం ని నియమిస్తూ బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా పగడాల శ్రీశైలం మాట్లాడుతూ చిన్ననాటి నుండి బిజెపి పార్టీ లో చురుకైనా కార్యకర్తగా పనిచేసిన కారణంగా అవకాశం కల్పించారని అన్నారు. 2012 సంవత్సరం నుండి పార్టీ క్రియాశీల కార్యకర్తగా పని చేసానని అన్నారు. 2016 నుండి 2019 వరకు బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో పూర్తి సమయకార్యకర్తగా, కార్యాలయ ఇంచార్జి గా బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పని చేసి,బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులతో, కార్యకర్తలతో మంచి సత్ సంబంధాలు ఉన్నాయని అన్నారు. బిజెపి రంగారెడ్డి జిల్లా పార్టీ అంటే నా కుటుంబం లాంటిది అని అన్నారు. 2019 నుండి 2024 వరకు అతిచిన్న వయస్సులో తక్కళ్లపల్లి గ్రామ ఉప సర్పంచ్ గా పనిచేసానని అన్నారు. 2021 లో బిజెవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారని, బిజెవైఎం అధ్యక్షులు యాదిష్ ఆధ్వర్యంలో జిల్లాలో అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేశామని అన్నారు. నిరుద్యోగ సమస్యలపై, జిల్లా యువకుల సమస్యలపై, ప్రైవేట్ టీచర్ల సమస్యలపైనా అనేక ఇష్యూల మీద ఉ ద్యమాలు చేశామని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని నాటి మంత్రివర్యులు కెటిఆర్ ని అడ్డుకున్నాము అని అన్నారు. న్యాయవాద వృత్తిలో వున్నానని, యువత కోసం న్యాయపరమైన పోరాటం చేస్తామని అన్నారు. నన్ను నమ్మి బి జె వై ఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గా అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రివర్యులు కిషన్ రెడ్డి కి,రాష్ట్ర పార్టీ కి, నాయకులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డికి, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా కి, బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ల మహేందర్ కి,బి జె వై ఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదీష్ కి, బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ కి,బిజెపి రంగారెడ్డి జిల్లా పార్టీ పెద్దలకు, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పార్టీ పెద్దలకు, యాచారం మండల పార్టీ పెద్దలకు అందరికి పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేసారు. నరేంద్ర మోదీ న్యాయకత్వం లో దేశం మరింత ముందుకు పోవాలంటే మరోమారు మోదీ ని ప్రధాని చేసుకోవాలని రాష్ట్ర యువత ను కోరారు.

# డిండి మండల కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

**– భారాస పార్టీకి భారీ షాక్**

**మాజీ మంత్రి జానా రెడ్డి మరియు ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో 1500 మంది పార్టీలో చేరిక**

దేవరకొండ, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): డిండి(గుండ్లపల్లి) మండలంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా డిండి మండల జెడ్పీటీసీ మరియు రాష్ట్ర నాయకులు దేవేందర్ రావు బారాస పార్టీ కార్యకర్తలు, నాయకులు, బారాస పార్టీని విడి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాలన, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి మరియు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ శాసన సభ్యులు, బాలు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి,



రాహుల్ గాంధీ సోనియమ్మ రుణం తీర్చుకుందాం అని వారు అన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ రెడ్డి ఎత్తిపోతల నక్కలగండి ఎస్ఎల్బిసి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి డిండి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు సాగునీటి తాగునీటి అవసరాలను తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదు

**– గోకినపల్లి వెంకటేశ్వరరావు సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్**

**– కేంద్ర కమిటీ సభ్యులు**

నేరేడుచర్ల, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): గత ఐదు సంవత్సరాల నుండి నేరేడుచర్ల లో సర్వే నెంబర్ 243, 244 ప్రభుత్వ భూములో గుడిసెలేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలిచ్చేంత వరకు మా పోరాటం ఆపేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు నేరేడుచర్ల ఎమ్మార్వో ఆఫీస్ లో పేదల వద్దకు వచ్చి మాట్లాడుతూ పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు మా పార్టీ అండగా నిలబడుతుందని అన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఇదే భూమిని రియల్ ఎస్టేట్ వారు, వివిధ రాజకీయ నాయకులు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలని చూస్తుంటే ఆ కుట్రలను పసిగట్టి పేదలందరూ కలిసి అదే ప్రభుత్వ భూములో గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే రెవెన్యూ వారు పోలీసు వారు అనేక అక్రమ కేసులు పెట్టి పేదల్ని జైలుకు పంపి గుడిసెలు తీసేశారు. ఇదే విషయమై గత ఎమ్మెల్యే సైదిరెడ్డి మాజీ ఎంపీ ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మరియు కలెక్టర్ తదితర ఆఫీసర్ ను కలిసి అనేకమార్లు తెలియజేస్తే ఈరోజు వరకు ఎలాంటి ఫలితం లేకుండా పోయింది తిరిగి అదే భూమిలో పేదలందరూ గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు కావున



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల స్థలానికి పట్టాలు ఇచ్చి శాశ్వత ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆపేది లేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ సభ్యులు లలిత, పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు వాస పల్లన్న, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు మరియమ్మ పావని తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**– ఏపీఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు**

**– మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య**

జవహర్ నగర్, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ఉప్పల్ ప్రెస్ క్లబ్ హుజురాబాద్ కు చెందిన దళిత నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం. దళిత నాయకులు మాట్లాడుతుండగా ఈటల రాజేందర్ అనుచరులు దుర్భాషలాడుతూ నోటికి వచ్చినట్టుగా మాట్లాడుతూ దళిత నాయకుల పై దాడి చేశారు. దాడి చేయడమే కాకుండా నిజాలను నిర్భయంగా ప్రజల ముందు చూపించే విలేకరుల మైకులు లోగోలపై కుర్చీలు ప్రెస్ క్లబ్ లో ఉన్నటువంటి అన్నిటిని ధ్వంసం చేస్తూ, దాడికి దిగారు. ప్రెస్ క్లబ్ పై దళిత నాయకుల పై దాడి చేసినటువంటి బిజెపి మతోన్మాద గుండాలు చేసిన విధానాన్ని అంబేద్కర్ పూలే మహాజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. విలేకరులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని అంబేద్కర్ పూలే మహాజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంతూరి ఆంజనేయులు అన్నారు. అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్, బాకారం లావణ్య మాట్లాడుతూ ప్రతిరోజు దేశంలో జరిగే సమాచారాన్ని అందజేస్తూ 24 గంటలు, ప్రజలకు సమాచారాన్ని చేర వేస్తున్నటువంటి జర్నలిజంపై





రాజకీయ కుట్ర చేస్తూ విలేకరులపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉప్పల్ నియోజకవర్గం లో విలేకరులకు అండగా అంబేద్కర్ పూలే మహాజన సంఘం విలేకరులను కలుపుకొని నిరసనలు చేస్తామని అన్నారు. తక్షణమే విలేకరులకు క్షమాపణ చెప్పాలని పార్టీ రాజకీయాలు విలేకరులపై దాడి వైఖరిని మానుకోవాలని అంబేద్కర్ పూలే మహాజన సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రాజాపేట, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవలే మరణించిన పెంట వెంకట స్వామి మరణించారు. వారి కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయంగా బేగంపేట యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు మంత్రాల సుమన్, గ్రామ యూత్ అధ్యక్షులు వార్డ్ నెంబర్ దేవనపల్లి గణేష్, గడ్డమీది మహేష్, చిగుర్ల గణేష్, పీర్లపల్లి బాలు, ఇండ్ల స్వామి, జెల్ల వినయ్, భోగ కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



# భరత్ ప్రసాద్ ను గెలిపించండి

పెబ్బేరు, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): వనపర్తి 33 వార్డులలో వల్లభ నగర్ కేంద్ర కేంద్రంలో బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ లబ్ధిదారుల వారి ఇంటికి వెళ్లి లబ్ధి పొందిన ప్రజలను కలుసుకొని నరేంద్ర మోడీకి ఓటు వేయాలని భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరుకుంటున్నాము ఎందుకంటే ఈరోజు భారతదేశంలో రోజురోజుకు పాకిస్తాన్ టెర్రరిస్టులను శక్తులను భారతదేశంలో ప్రజలను మరియు సైనికులను దొంగ చాటున పొట్టన పెట్టుకుంటున్న పాకిస్తాన్ టెర్రరిస్టులను ఎదుర్కోవాలంటే నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిని భరత్ ప్రసాద్ ను గెలిపించి కేంద్రానికి పంపించినప్పుడు మనం యొక్క టెర్రరిస్టులను నుండి మన యొక్క ప్రజలను కాపాడుకుంటామని గర్వంగా తెలుపుతున్నాను. మరి గతంలో మనకు సముద్రంలో దేశాన్ని కాపాడడానికి ఒక్కటి సబ్ మెరైన్ ఉంటున్నది కానీ నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత దాదాపు 22 సముద్రంలో పాకిస్తాన్ టెర్రరిజషన్ ఆపడానికి సబ్ మెరైన్ విమానాలను సముద్రంలో మన దేశాన్ని కాపాడడానికి 22 మిషన్లు పని చేస్తున్నాయి మరి సబ్ మెరైన్లు 40 మంది సైనికులు ఉంటారు. ఇది సముద్రంలో 40 మంది 40 రోజులు డ్యూటీ చేస్తుంటారు. మన దేశం కొరకు వారి కొరకు మనం ఓటేసి నరేంద్ర మోడీని గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ, జ్ఞానేశ్వర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత లేని గుడ్లు, శుభ్రత లేని కూరగాయలు

**- చాలీ చాలని కూరలు, ఒక్కసారి వడ్డిస్తే మళ్లీ అడగొద్దు**

**- ఏళ్ల తరబడి గాడిలో పడని పర్యవేక్షణ మార్కెట్లో తక్కువ ధర ఉన్న కూరగాయలు, నాణ్యత లేని సరుకులు సరఫరా చేస్తున్న వైనం**

**- విద్యార్థుల ఆరోగ్యంపై పట్టింపేది ఏడాదిన్నరగా ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులు**




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలోని అమరచింత కేజీబీవీలో గత కొన్ని నెలల క్రితం ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 25 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనలో అప్పటి ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి పాఠశాలను సందర్శించి, సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. జిల్లాలో ఇది ఒక ఉదాహారణ మాత్రమే వెలుగు చూసిన సమస్యలు కొన్ని అయితే వెలుగు చూడని సమస్యలు మరెన్నో ఇన్ని జరుగుతున్నా కేజీబీవీలో పని చేసే కొందరు ఎస్.వో.లు, సిబ్బంది తమ నిర్లక్ష్యాన్ని వీడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. బుధవారం పెద్దమందడి కేజీబీవీలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజ నాన్ని కూరగాయలను పరిశీలించగా నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. 6నుండి 9వ తరగతి వరకు 150 మందికి పైగా విద్యార్థినిలు ఉన్నారు. వీరి కోసం మధ్యాహ్న భోజనంలో భాగంగా బీట్రూట్ కర్రీ, పప్పు, పచ్చిపులుసు, మజ్జిగ, గుడ్డు విద్యార్థినిలకు వడ్డించారు. విద్యార్థులకు వడ్డించిన గుడ్ల లో కొన్ని నాణ్యత లేకుండా కనిపించగా, చివరి వరుసలో భోజనానికి వచ్చిన కొద్దిమంది విద్యార్థినిలకు గుడ్డు దొరకలేదు. ఇదిలా ఉంటే బీట్ రూట్, పప్పు, కూరలు ఒకసారి వడ్డిం చగా తిరిగి మళ్లీ కూరల కోసం వస్తే వారికి పచ్చి పులుసుతో సరిపెట్టడం కనిపించింది. ఇక కూరగాయలు, నిత్యవసర సరుకుల విషయానికి వస్తే నాణ్యత, శుభ్రత లేని వాటిని ఏజెన్సీలు సరఫరా చేస్తున్నాయని తెలుస్తుంది. వారితో నాణ్యత కలిగిన కూరగాయలను సరుకులను పరిశీలించి తీసుకోవాలసి ఉండగా అలాంటి చర్యలు ఏమీ కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. బుధవారం కూరగాయల సరఫరాలో కేవలం నాణ్యత లేని పచ్చి మిరపకాయలు, సోరకాయలు, క్యాబేజీ కిలో, రెండు కిలోల లోపు ఉల్లిపాయలు మాత్రమే కనిపించాయి. చాలా సంవత్సరాలుగా ఇక్కడ పర్యవేక్షణ వ్యవహారం గాడిలో పడడం లేదని విమర్శలు ఉన్నాయి. గత ఏడాదిన్నరగా పాఠశాలలో ఏఎన్ఎం పోస్టు, కొన్ని నెలల నుండి అకౌంటెంట్ పోస్టు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యార్థినిలు అస్వస్థతకు గురైతే వైద్య పరమైన సహాయం అందడం లేదు. భోజనాలు వడ్డించే సమయంలో సిబ్బంది కనీసం పర్యవేక్షణ కూడా బయటికి రాకుండా స్టాఫ్ రూమ్లో ఉండిపోవడం విశేషం. పెద్దమందడి మండలం నుండి వనపర్తి ఎమ్మె ల్యేగా ఎన్నికైన మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థి నిలకు వచ్చే ఏడాది నుండైనా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని విద్యార్థినులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే జీసీడీవో శుభలక్ష్మి మాట్లాడుతూ రెగ్యులర్ కేజీబీవీని తనిఖీ చేస్తున్నామని కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ఎస్వో మాట్లాడుతూ, రోజు తప్పించి రోజు కూరగాయలు తెప్పించుకుంటున్నామన్నారు.



# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం

**- రేవంత్ రెడ్డి, మల్లికార్జున్ ఖర్గేలు మాదిగ జాతి ద్రోహులు**

**- కొమ్ము చెన్నకేశవులు మహాజన్**

**- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**

**- ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటనలను తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా అడ్డుకుంటాం**

**- మాలలతో కుమ్మక్కై మాదిగలను రాజకీయంగా అణిచివేస్తున్న రేవంత్ రెడ్డి ఖబర్దార్**

**- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం**

**- ఎమ్మార్పీఎస్**




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మన్యశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం టౌన్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ, జేఏసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మాదిగల ప్రోత్బలంతోటే రాజకీయంగా ఎదిగానని ప్రగల్బాలు పలికిన రేవంత్ రెడ్డి, నీకు అండగా ఉన్న మాదిగ జాతిని అణిచివేయడం ఎంతవరకు న్యాయం అని, 17 పార్లమెంట్ స్థానాల్లో 5% లేని రెడ్లకు 6, 12% పైగా ఉన్న మాదిగలకు జీరో పార్లమెంట్ స్థానాల కేటాయింపులో కాంగ్రెస్ మాదిగలకు, బీసీలకు తీరని ద్రోహం చేసింది అన్ని , కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాదు రెడ్ల ప్రభుత్వమే, మాలల ప్రభుత్వమే అన్ని, రేవంత్ రెడ్డి మాలలకు భయపడి తన ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నాడని, దళితుల్లో 20% గళ్ళ మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదని. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న రేవంత్ రెడ్డి 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశాడని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కొమ్ము భరత్ భూషణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొగులన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు పద్మ నెహ్రు, వికాస్, మహేష్, ఎల్లప, వినోద్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ స్థల పరిశీలన చేసిన అడిషనల్ కలెక్టర్

వాజేడు, ఏప్రిల్ 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు సమీపంలోని, అంతర్రాష్ట్ర రవాణా చెక్ పోస్టును ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. మహేందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అనేక అంశాలపై వాజేడు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అడిషనల్ కలెక్టర్ జి. మహేందర్ స్థల పరిశీలన చేశారు. అనంతరం నాడు నేడు తెలుగు దినపత్రిక సంపాదకులు వాజేడు వాస్తవ్యులు రాజు, జిల్లా అడిషనల్ కలెక్టర్ తో మూగజీవాల వేసవి దాహంపై అదనపు కలెక్టర్ కు సమస్యను విన్నవించారు.వాజేడు, నుండి పేరూరు వరకు వేసవికాలంలో మూగజీవాలు దాహార్తి కొరకు అల్లాడుతున్నాయని, మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి, గేటు వాల్ తెరిచి, మూగజీవాలకు, పశువులకు వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు మూగజీవాలకు మంచి నీటి వసతి కల్పించాలని అడిషనల్ కలెక్టర్ కు నోరు లేని మూగజీవాలు వేసవిలో పడే నీటి సమస్యపై వివరించారు. దీనిపైన స్పందించిన అదనపు కలెక్టర్ మహేందర్ మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి, మూగజీవాల దాహార్తి కొరకు వెంటనే నీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. మూగజీవాల వేసవి దాహార్తిపై అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మూగజీవాలకు మంచినీటి సదుపాయం కల్పించినందుకు, పలువురు రైతులు, పశువుల యజమానులు, జంతు ప్రేమికులు, జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు నాడు నేడు సంపాదకులు యువకులు, విద్యావంతులు రాజును చరవాణిల ద్వారా అభినందనల వర్షం కురిపించారు.





# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనజాతర సభను జయప్రదం చేయండి

**- రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): తుక్కుగూడలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనజాతర సభను జయప్రదం చెయ్యాలి అని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. ఏప్రిల్ 6 న సాయంత్రము 5 గంటలకు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగసభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వము తో పాటుగా రాష్ట్ర కీలక నేతలు పాల్గొంటారని అన్నారు. ఈ సభలో గత అసెంబ్లీ ఎన్నికలో ఇక్కడ నుండే ఎన్నికల శంఖారావం పూరించి విజయము సాధించి తెలంగాణ రాష్ట్రములో ప్రభుత్వాని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ మల్లి పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సెంటిమెంట్ గా మల్లి ఇక్కడ నుండి ఎన్నికల శంఖారావాన్ని పూరించాలనే ఉద్దేశం తో ఇక్కడ భారీ భహిరంగ సభను నిర్వహించబోతున్నది అన్నారు. అంతే కాకుండా జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోని కూడా జాతీయ నాయకత్వము చేతుల మీదుగా విడుదలచేయబోతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లబిస్తోంది అన్నారు. ముఖ్యంగా మహిళకు ఆర్టీసీ ఉచిత ప్రయాణము 500 రూపాయలకే, ఉచిత గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల లోపు, ఉచిత కరెంట్ పేదవారికి 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచితంగా వైద్యము రైతు బంధు, నిరుద్యోగులకు మెగా డి ఏ స్సి, టి ఎస్ పి ఎస్సి గ్రూప్స్ నోటిఫికెషన్స్ ఇలా ఒక్కోటిగా అమలుచేస్తూ ముందుకువెళు న్నది. ఇంకా కొన్ని పథకాలు అమలుకు కూడా ప్రభుత్వం ఆచరణలో పెడుతున్నది. కావున పేదలకు సంక్షేమ ఫలాలూ అందాలంటే అదికేవలము కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యపడుతున్నది కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రము నుండి అత్యధిక సీట్లను గెలిపించి తెలంగాణ రాష్ట్రము ఇచ్చిన సోనియా గాంధీ ఋణము తీర్చుకోవాల్సిన భాద్యత మనందరిధీ అని తెలియచేస్తూ, రేపు జరుగబోయే కాంగ్రెస్ పార్టీ జనజాతరసభకు నియోజకవర్గము నుండి, జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులూ శ్రేణులు మహిళలు రైతులు నిరుదోగులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతము చేయాలని అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఇంజ నరేష్

రాజాపేట, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, కాల్వపల్లి గ్రామంలో అనారోగ్యం తో మృతి చెందిన సుంకే యాదగిరి కుటుంబాన్ని గురువారం ఇంజ నరేష్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ. 5000/ - రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, శేవల్ల యాదగిరి, కాకల్ల కిష్టయ్య, సుంకే నర్సింహులు, కళ్ళేం యాదగిరి, ఇంజ నరేష్, ఇంజ కరుణాకర్, ఇంజ నానీ, ఇంజ ప్రవీణ్, ఇంజ కర్ణాకర్, పవన్, కార్తీక్, అజిత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ ఆవిర్భావం పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**- దాచేపల్లి రాజు**

రాజాపేట, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణం లో అన్ని గ్రామాలలో జరుపుకోవాలని రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు కోరారు. గురువారం ఆయన మండల పార్టీ సమావేశంలో అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాజపేట మండలం సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 6 తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో కార్యకర్తలు అందరూ ఇండ్లపై పార్టీ జెండాని ఎగరేవేయాలని కోరుతూ అదే రోజు టిఫిన్ కార్యక్రమం అనగా ఎవరు ఇండ్లలో వారు టిఫిన్ తయారు చేసుకుని నాలుగైదు బూతులు ల కార్యకర్తలు కలిసి ఫంక్షన్ హాల్ లేదా వారికి అనుకూలంగా ఉన్న ప్లేస్ లో సమావేశం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. అక్కడికి విచ్చేసిన సీనియర్ నాయకులకు సన్మాన కార్యక్రమం మరియు సీనియర్ నాయకులు గత పది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేయాలన్నారు. అదే విధంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం ప్రతి బూతులో 370 ఓటు బ్యాంకు ను టార్గెట్గా చేసుకొని ప్రతి ఒక్క కార్యకర్త తన విధిగా బూత్ స్థాయిలో పని చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీను, భూక్య శ్రీను నాయక్, పుట్ట వీరయ్య, గుజ రామచంద్రన్, వేణు, చల్మలపల్లి లక్ష్మణ్, బూర్గు శేఖర్ రెడ్డి, సంజీవరెడ్డి, మార్కశివ రాజం, నగేష్, రామరాజు, శీను, కాకర్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ మహోత్సవానికి హాజరైన మహా జననేత మందకృష్ణ మాదిగ



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఇంజ మహేష్ మాదిగ మరదలు శ్రీలత వివాహం భగత్ తో గురువారం భువనగిరి వివేరా వి కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి దండోరా దళపతి మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటికల దేవేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామకృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధపోరాట స్ఫూర్తి దొడ్డి కొమురయ్య.

**టీబీసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమురయ్య జయంతి వేడుకలు.**

జగిత్యాల::::తెలంగాణలో సాయుధ పోరాటం రావడానికి ,భూమి,భుక్తి,విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య వీరమరణమే కారణమని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో 1వ వార్డులో దొడ్డి కొమురయ్య విగ్రహానికి టీ బీసీ జేఏసీ,కుర్మ సంఘ నాయకుడు దయ్యాల మల్లారెడ్డి,,స్థానిక కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ నిజాం ఉస్మాన్ అలీ కాలంలో నిజాం అండదండలతో జాగీర్ దారులు,దేశ్ ముఖ్లు,దేశ్ పాండేలు,దొరలు,పెట్రేగి పోయి ప్రజలను వివరీతంగా పీడించేవారన్నారు .ముఖ్యంగా విస్నూర్ దేశ్ ముఖ్ రాం చంద్రారెడ్డి కి ఎదురుతిరిగి ప్రజలకు అండగా పోరాడిన దొడ్డి కొమురయ్య ను 40 మంది దుండగులతో కాల్పులు జరపగా ఆ తుపాకీ కాల్పుల్లో దొడ్డి కొమురయ్య వీర మరణం పోందాడని కొనియాడారు.కొమురయ్య హత్యను నిరసిస్తూ చేసిన ఆందోళనలు తెలంగాణ కొలిమిగా మారి సాయుధ విప్లవం ప్రారంభమైందన్నారు. ప్రపంచ చరిత్రలో దొడ్డి కొమురయ్య సాయుధ పోరాట తొలి వీరుడిగా చిరస్థాయిగా నిలిచాడ ని కీర్తించారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ,విద్యార్థి జిల్లా అధ్యక్షుడు వరద సాయి,పట్టణ మహిళా అధ్యక్షురాలు మొగులోజి విజయ,సీనియర్ జర్నలిస్ట్ మాకు రాజలింగం,టీ బీసీ జేఏసీ సంక్షేమ,యువజన, మహిళా,విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లి సోదరుడు మృతి

**- అంత్యక్రియల్లో పాల్గొన్న నర్సింహులు కన్నీటితో నివాళులు**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(తీన్మార్ న్యూస్): రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు సోదరుడు (అన్న) మోత్కుపల్లి ఎల్లయ్య హైదరాబాదు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించారు.

ఆయన అంత్క్రియలు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేశపురం గ్రామంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి నరసింహులు కుటుంబ సభ్యులతో పాల్గొని సోదరుని భౌతికయానికి పూలమాలలు వేసి కన్నీటితో నివాళులర్పించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మోత్కుపల్లి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళు లర్పించారు.



# కరీంనగర్ లో రోడ్డెక్కిన రైతులు

కరీంనగర్: తెలంగాణలో భూగర్భ జలాలు అడుగంటడంతో సాగునీటి కష్టాలు రోజురోజుకు తీవ్రమౌతున్నాయి. వేసిన పంటలు ఎండిపోతుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఆందోళనచెందుతున్నారు. సాగు నీటి కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలుచోట్ల రైతులు రోడ్డెక్కారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా, రాస్తారోకోలతోపాటు నిరసన దీక్షలు చేపట్టారు. కురిక్యాల సమీపంలోని వరద కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి సాగునీరు విడుదల చేసే వరకు కదలమని భీష్మించడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో సహా పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సారెస్పీ వరద కాలువ నీటి కోసం రైతన్నలతోపాటు బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం కురిక్యాల సమీపంలోని ఎస్సారెస్పీ వరద కాలువ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువకు నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నీటి విడుదల చేసే వరకు కదలమని భీష్మించడంతో కరీంనగరక, జగిత్యాల రూట్లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు సర్దిచెప్పినా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో పాటు రైతులు వినకపోవడంతో పోలీసులు భారీగా మోహరించారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తో పాటు పలువురిని అరెస్టు చేసి బలవంతంగా స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని భావిస్తే... రైతులకు కన్నీరు తెచ్చే మార్పు వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో సాగు నీటికి కొరతలేకండా చేస్తే.. కాంగ్రెస్ వచ్చి మళ్లీ కరువు తెచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కారు రైతులకిచ్చిన ఏ హామీ నిలబెట్టుకోలేదని ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గంలో పంటలు ఎండిపోతున్నా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ఫోన్ చేస్తే కనీసం లిఫ్టు కూడా చేయని ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని.. రైతుల పొలాలకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో బీఆర్ఎస్ 36 గంటల రైతు నిరసన దీక్ష చేపట్టింది. దీక్షకు మాజీమంత్రి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నాయకత్వం వహించారు. 36 గంటల దీక్షలో పెద్దపల్లి, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ లు పుట్ట మధుకర్, దావ వసంత, జక్కు శ్రీహర్షిణి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, దివాకర్ రావు పాల్గొన్నారు. సాగునీరు వెంటనే విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతుల రెండు లక్షల వరకు పంట రుణం తక్షణమే మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యాసంగిలో చేతికొచ్చిన పంటలు పాలకుల నిర్లక్ష్యంతో ఎండిపోతున్నాయని, సాగు నీరందించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టునుంచి వెంటనే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని, వ్యవసాయానికి కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలని, రూ.2 లక్షల రుణ మాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు బంధు చెల్లించాలని డిమాండ్ చేశారు. యాసంగి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వంద రోజుల్లోనే గాడి తప్పిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులకు గత పదేళ్లలో ఎన్నడూ లేనన్ని కష్టాలు వచ్చిపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వందరోజుల పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 138 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. పొట్టదశకు చేరిన వరిపైరుకు అవసరమైన సాగునీరందించడంలో సర్కార్ దారుణంగా విఫలమైందని విమర్శించారు. రైతులు సాగునీటి కోసం పడుతున్న గోసను కళ్లారా చూసి వెంటనే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి బీఆర్ఎస్ బాసటగా నిలిచేందుకు 36 గంటల దీక్షకు దిగామని, ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు

## ఏప్రిల్, జూన్ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు

### భారతీయ వాతావరణ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : ఏప్రిల్ నుంచి జూన్ మధ్య ఉండే వెదర్‌కు చెందిన అప్‌డేట్‌ను ఐఎండీ ఇచ్చింది. ఏప్రిల్, జూన్ మధ్య కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు భారతీయ వాతావరణ శాఖ(ఎఓఅ) తెలిపింది. సెంట్రల్, పశ్చిమ ప్రాంతాల్లో ఆ హీట్ మరీ ఎక్కువగా ఉండనున్నది. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో మాత్రం సాధారణం కన్నా తక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఉష్ణోగ్రతలు స్వల్పంగా ఉండనున్నాయి. మైదాన ప్రాంతాల్లో ఏప్రిల్–జూన్ మధ్య కాలంలో సాధారణం కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ రెండు నెలల్లో దేశవ్యాప్తంగా 10 నుంచి 20 రోజుల వరకు తీవ్రమైన వేడి వాతావరణం ఉంటుందని, సాధారణంగా 4 నుంచి 8 రోజుల మధ్య ఉండే ఆ సమయం ఈ సారి పెరగనున్నట్లు ఐఎండీ తెలిపింది. హీట్‌వేవ్ ప్రభావం ఎక్కువగా గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర చత్తీస్‌ఘడ్, ఆంధ్రాపై ఉండనున్నట్లు ఐఎండీ తెలిపింది. ఏప్రిల్ నెలలో ఎక్కువగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే ఛాన్సు ఉన్నది. సెంట్రల్, సౌత్ ఇండియా ప్రాంతంలో ఇది ఎక్కువగా ఉంటుంది. ఏప్రిల్‌లో గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రాలు హీట్‌వేవ్ ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది.

# అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జూన్ 10 నాటికి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పని చేయాలి**

**ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణ నమూనా రూపొందించాలి**

**అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలి**

**జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్**



పెద్దపల్లి: ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగుపరచడానికి పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రధానోపాధ్యాయులు , స్థానిక గా మహిళా సంఘం సభ్యులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉన్న ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి ఆదర్శ మహిళ కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందని, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలికి, ప్రధానోపాధ్యాయులకు జాయింట్ చెక్ పవర్ తో అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు నిర్ణయం తీసుకున్నమని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా , తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి ప్రతిపాదనలు రూపొందించి జూన్ 10 నాటికి మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల యొక్క నమూనాను ముందస్తుగా ఒక కాగితం పై రూపొందించుకోవాలని, పాఠశాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని, పాఠశాలలో ఉన్న ఓపెన్ గ్రౌండ్, ఆట స్థలాలు డిస్ట్రబ్ చేయకుండా నూతన భవనాల నిర్మాణం ప్రణాళిక ఉండాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, ఒక పాఠశాల నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేసి మహిళా సంఘాలకు డెమో లా వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. అమ్మ ఆదర్శ కమిటీల వద్ద 25 వేల రూపాయల నిధులు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కోసం ఖర్చు చేయవచ్చని, 25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి , మౌలిక వసతుల కల్పనకు సంబంధించి నిధులకు ఎటువంటి కొరత లేదని, పనులు జరిగిన వెంటనే సంబంధిత బిల్లులను జిల్లా స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు యూనిఫామ్ సైతం మహిళా సంఘాలలో టైలరింగ్ ప్రావీణ్యం ఉన్న వారిచే కుట్టించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు మేయర్ గా చేసిన రవీందర్ సింగ్ కరీంనగర్ ను ఏం ఉద్ధరించారు...?

**కాంగ్రెస్ ప్రభుత్వ రైతు భరోసా హామీ..**

**2లక్షలరైతు రుణమాఫీ ఏమైంది..?**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర వ్యాఖ్యలు...**

కరీంనగర్ : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్ని వర్గాల మేలు కోసం కొట్లాడే ఫైటర్ అని, దొంగ దీక్షలు , రాజకీయ అవసరాల కోసం దీక్షలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉంది కాబట్టే ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, అయినా కూడా బి ఆర్ ఎస్ నేతల బుద్ధి మారడం లేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ బొంతల కళ్యాణ్ చంద్ర విమర్శించారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ మేయర్ గా పనిచేసిన రవీందర్ సింగ్ ముందు కరీంనగర్ పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో.. నాడు మేయర్ గా ఉంది ఏమి ఉద్ధరించారో చెప్తే బాగుంటుందన్నారు. పట్టణ ప్రజలకు మంచి నీటి అవసరాలు కోసం ఎంపీ బండి సంజయ్ ఏనాడు మాట్లాడలేదని రవీందర్ సింగ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుపడాలన్నారు. మేయర్ గా పనిచేసి, అధికారం లో ఉండి రవీందర్ సింగ్ కనీసం పట్టణ ప్రజలకు మంచినీళ్లు కూడా ఇప్పించలేకపోయారని ఆయన మాటలలే స్పష్టం చేస్తున్నాయన్నారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని రవీందర్ సింగ్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీగా మారిందని, ఆ పార్టీలోనే నాయకులంతా ఇతర పార్టీలోకి వలస పోతున్నారని, రోజు రోజుకి బిఆర్ఎస్ ఖాళీ అవుతుందని, గల్లీలో, ఢిల్లీలో ఉండని పార్టీకి ఓటుకు ఎందుకు వేయాలనే భావన ప్రజల్లో ఉందని, బి ఆర్ ఎస్ కు ఓటు వేస్తే వృధా అనే పరిస్థితి ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్న సమయంలో ప్రజల కోసం పనిచేయకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేశారని, అలాంటి నాయకులకు ఎంపీ బండి సంజయ్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ గతంలోరాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో రైతులు, ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారందరి మేలు కోసం కొట్లాడిన చరిత్ర బండి సంజయ్ కి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వేలకోట్ల అభివృద్ధి పనులు బండి సంజయ్ కుమార్ చేయించారన్నారు . కొంతమంది రైతు ఉద్యమ ముసుగులో చేస్తున్న రాజకీయాల ఏంటో దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. రైతుల మేలు కోసం తీసుకువచ్చిన రైతు చట్టాలు ను స్వాగతించకుండా , అనవసర రాద్ధాంతం చేసి కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని వెనక్కి తీసుకున్నందుకు అనవసర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలలో రైతులకు ఇచ్చిన గ్యారంటీ లను ఎందుకు విస్మరించిందో స్పష్టం చేయాలన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు 15000, కౌలు రైతులకు 12000 పెట్టుబడి సాయం, రెండు లక్షల రుణమాఫీ నీ ఎందుకు అమలు చేయడం లేదన్నారు. సాగునీలు లేక పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు అరగోస పడుతున్నారని, తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల కనికరం లేకుండా ఉందని, ఇచ్చిన హామీలను కూడా నిలుపుకోలేక రైతులను మోసం చేస్తుందన్నారు.




## గాయత్రి విద్యానికేతన్ లో కాన్వొకేషన్ వేడుకలు

పెద్దపల్లి: జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ లో యు కె జి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కాన్వొకేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం యుకెజి తరగతిని చదివి, వచ్చే సంవత్సరం ఒకటవ తరగతి కి ప్రమోట్ అవుతున్న సందర్భంగా ఈ చిన్నారి విద్యార్థినీ విద్యార్థులకి ప్రీ ప్రైమరీ విద్య పూర్తి చేసుకోవడం అనేది ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోవాలనే ఒక వినూత్న ఆలోచనతో ఈ కాన్వొకేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. దీంతో చిన్నారులంతా ఒక కొత్త అనుభూతికి లోనయ్యారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రియాన్ష్, ఎస్. నిశ్చల, జంగపల్లి సహస్ర, వశిష్ఠ, అశ్వధ్ జై తదితర విద్యార్థులు ఇచ్చిన చిన్న చిన్న పదాలతో కూడిన ఉపన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు ప్రీ ప్రైమరీ విద్య పూర్తి చేసుకోవడాన్ని ఒక వేడుకగా నిర్వహించి, వారికి కాన్వొకేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేసి, పిల్లలకి ఒక మధుర జ్ఞాపకాన్ని మిగిల్చిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, శాంతలక్ష్మి, ఆఫ్రీన్, సౌమిని, రాజమణి, నవీన్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈవిఎం, వివిప్యాట్ ల మొదటి ర్యాండ మైజేషన్

జగిత్యాల: ఈవిఎం, వివిప్యాట్ ల మొదటి ర్యాండ మైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. బుధవారం రోజున ఐడీవోసీ లోని కాన్ఫరెన్స్ హాలులో సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిదుల సమక్షంలో ఈవీఎం, వివి ప్యాట్ ల మొదటి ర్యాడమైజేషన్ నిర్వహించారు. రానున్న లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎలక్ట్రానిక్ యంత్రాలు, వివిప్యాట్ లను జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. కోరుట్ల నియోజక వర్గానికి 327 బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, జగిత్యాలకు 317, ధర్మపురి కి 336 యూనిట్లను కేటాయించామని, అదే విధంగా కోరుట్ల కి 366 వివి ప్యాట్ లను, జగిత్యాలకు 355, ధర్మపురికి 376 కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలో ఆయా నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పూర్తి వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, సంబంధిత తహశీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంసారాల్లో ఎన్నికల చిచ్చు

భోపాల్ : రాజకీయం వల్ల సొంత అన్నదమ్ములు ప్రత్యర్థులైన ఉదంతాలు చదివే ఉంటారు. బావ బామ్మర్దుల మధ్య రాజకీయాలు వైరం పెంచిన వార్తలను చూసే ఉంటారు. కానీ తొలిసారిగా రాజకీయాలు భార్యాభర్తల మధ్య కలహాలకు కారణమయ్యాయి. పార్లమెంట్ ఎన్నికలు ఇందుకు కారణమయ్యాయి. ఇటువంటి విచిత్ర పరిస్థితి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాలా ఘాట్ ప్రాంతంలో చోటుచేసుకుంది. బాలా ఘాట్ పార్లమెంట్ నియోజకవర్గానికి త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలు భార్యాభర్తల మధ్య వివాదానికి కారణమయ్యాయి. ఈ ఎన్నికల్లో ఆ పార్లమెంటు స్థానంలో బహుజన్ సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీ కంకర్ ముంజరే పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో “ఎన్నికల ప్రచారం అయ్యే వరకు ఇంట్లో నేను ఒక్కడినే ఉంటానని.. లేదా నువ్వు ఒక్కదానివే ఇంట్లో ఉండని.. ఇద్దరం ఒకే చోట ఉండడం కుదరదని” కంకర్ ముంజరే తన భార్య, కాంగ్రెస్ నాయకురాలు అయిన ఎమ్మెల్యే అనుభా ముంజరే ను కోరారు. దీంతో ఆమె ఒక్కసారిగా ఆందోళనలో కూరుకు పోయారు. భర్త అలా అనడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఆమె కొట్టుమిట్టాడుతున్నారు. పార్లమెంట్ మాజీ సభ్యుడిగా ఉన్న కంకర్ ముంజరే బహుజన్ సమాజ్ వాదీ పార్టీ టికెట్ పై పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారు. అనుభా ముంజర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గత ఎన్నికల్లో గెలిచారు.

ప్రస్తుతం ఆమె కాంగ్రెస్ తరపున బరిలో ఉన్న సామ్రాట్ సరస్వర్ తరపున ప్రచారంలో పాల్గొంటున్నారు. అనుభా, కంకర్ భార్యాభర్తలుగా ఒకే చోట నివాసం ఉంటూ.. ఇతర పార్టీలకు ప్రచారం చేయడం సమస్యగా మారింది. అనుభ తన భర్త తరపున ప్రచారం చేస్తారా? లేక కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తారా? అంటూ పలువురు ప్రశ్నలు తెరపైకి తెస్తున్నారు. ఈ ప్రశ్నల నేపథ్యంలో కంకర్ ముంజరే సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 19 న పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ ముగిసే వరకు ఇంటికి దూరంగా ఉండు. లేదా మీ చెల్లి ఇంటికి వెళ్ళు. ఇంకా ఎక్కడికైనా వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించు. నా ఇంట్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేయవద్దు. ఒకవేళ నీకు ఇల్లు వదిలి వెళ్ళడం ఇష్టం లేకపోతే.. నేను బయటకు వెళ్లి ఎన్నికల ప్రచారం సాగిస్తాను. ఈ పరిస్థితిలో నువ్వు నాకు సహకరించు. నాతోనే వాదులాటకు దిగొద్దు. పార్టీకి సంబంధించిన విషయం ఇది. ఇందులో నేను ఏమాత్రం వెనక్కి తగ్గేది లేదని” తన భార్యతో కంకర్ స్పష్టం చేశాడు. కంకర్ ఇలా మాట్లాడటంతో అనుభా ఒక్కసారిగా ఆందోళనలో కూరుకుపోయింది. రాజకీయాల కోసం తనను ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మని చెబుతున్న భర్త తీరుతో ఆమె ఆవేదన చెందుతోంది. “ వేరు వేరు పార్టీల్లో ఉన్నంత మాత్రాన ఇలా సంసారాల్లో చిచ్చులు పెట్టుకుంటారా.. ఇలా విభేదాలు కలిగించే రాజకీయాలు అవసరమా” అంటూ రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

# మండే ఎండలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగ్గుమంటున్నాడు. రోజు రోజుకూ వాతావరణం నిప్పుల కుంపటిలా మారుతోంది. వేడి, ఉక్కపోతతో ఇళ్లలో ఉన్నవారు కూడా ఇబ్బంది పడుతున్నారు. రోజు రోజుకు భానుడు ఠారెత్తిస్తుండడంగా, తాజాగా వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఒక్క తెలంగాణలోనే 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం 36 మండలాల్లో వడగాల్పులు, మంగళవారం 37 మండలాల్లో వడగాల్పులు, వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న మూడు రోజులు వాడగాలులు వీస్తాయని తెలిపింది. ఉష్ణోగ్రతలు కూడా మరింత పెరుగుతాయని హెచ్చరించింది ఇదిలా ఉండగా తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. ఏప్రిల్ 2 నుంచి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండ తీవత, వడగాలుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అవసరమైతేనే బయటకు రావాలని తెలిపింది. చిన్న పిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఇదిలా ఉండగా ఎండలోనే కూలీలు, ఉద్యోగులు పనులు నిర్వహిస్తున్నారు. రోజు వారీ కూలీలు వేడికి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇంకా ఇప్పటికీ చలివేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అక్కడక్కడా ఏర్పాటు చేసినా అందులో నీళు?ల ఉండడం లేదు. వెంట తీసుకెళ్లిన నీళ్లు గంటలోపే అయిపోతున్నాయి. మరోవైపు నీటి కొరత, చేతిపంపులకు మరమ్మతులు చేయని కారణంగా ఆరు బయట తాగునీరు దొరకడం లేదు. దీంతో డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చి పది రోజులైంది. అభ్యర్థులను కూడా ఇప్పటికే ప్రధాన పార్టీలు ప్రకటించాయి. అయినా నేతలు మాత్రం బయటకి రావడం లేదు. ఎండ వేడి కారణంగా ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కేవలం వాహనాలను పెట్టి వీధుల్లో తిప్పుతున్నారు. నాయకులు నేరుగా సభలు, సమావేశాలు నిర్వహించడంలేదు. ప్రజల్లోకి వచ్చి ప్రచారం చేయడం లేదు. ఉష్ణోగ్రతలు ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనాటికి మరింత పెరుగుతాయని, అప్పుడు ప్రచారం ఇంకా కష్టమవుతుందని కొందరు నేతలు పేర్కొంటున్నారు. ఎండల కారణంగా శ్రేణులు కూడా ?పచారానికి వస్తారో రారో అని టెన్షన్ పడుతున్నారు. సభలు సక్సెస్ కాకపోతే తప్పుడు సంకేతాలు వెళాతయని భావిస్తున్నారు. ఇక దేశంలో ఈ ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎండలు మండిపోతాయని, విపరీతమైన వేడి వాతావరణం ఉంటుందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) తెలిపింది. మధ్య, పశ్చిమ ద్వీపకల్ప భాగాల్లో ఈ ప్రభావం అధికంగా ఉంటుందని వెల్లడించింది. ఈ మూడు నెలలు దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ గరిష్ట ఉష్ణోగ్రతల కన్నా అధికంగా నమోదవుతాయని తెలిపింది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ హిమాలయ ప్రాంతం, ఒడిశా ఉత్తర భాగంలో సాధారణ గరిష్ఠ ఉష్ణోగ్రతల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. అదే సమయంలో మైదాన ప్రాంతంలో వేడి గాలులు వీచే రోజులు పెరిగే అవకాశముందని తెలిపింది. గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్‌లో వేడిగాలుల ప్రభావం తీవ్రంగా ఉండనుందని వెల్లడించింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ సమయంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వాతావరణం మారినప్పుడు అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. శరీరాన్ని మరింత జాగ్రత్తగా చూసుకోవాలి. జ్వరం, జలుబు, దగ్గు, అలర్జీ, చర్మ సమస్యలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు వస్తాయి. ఇవి దరి చేరకుండా ఉండేందుకు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చెమట ఎక్కువగా పట్టడంతో శరీరంలోని నీటి శాతం తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్‌కు గురవుతారు. నీరసం, కళ్లు తిరగడం, తల తిరగడం, చెమట ఎక్కువగా పట్టడం, నోరు ఎండిపోవడం, వాంతులు, విరేచనాలు వంటివి అవుతాయి. కాటన్ దుస్తులు ధరించాలి. వేసవి కాలంలో ఎక్కువసేపు బయట ఉండడం వలన వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుంది. అనారోగ్య సమస్యలు రావచ్చు. చర్మ క్యాన్సన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మధ్యాహ్నం సమయంలో బయటకు రాకుండా ఉండాలి.. తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలి. పనులు ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకోవాలి. మధ్యాహ్నం బయటకు వెళితే గొడుగు, తాగునీరు తీసుకెళ్లాలి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. జ్వరం, ఆందోళన, ఊపిరాడకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వేసవి తాపానికి విరుగుడుగా ఆరోగ్యాన్నిచ్చే పండ్ల రసాలు తీసుకోవాలి. వీటిని ఇంట్లో తేలిక పద్ధతులలో తయారుచేసుకోవచ్చు. పుదీనా, కొత్తిమీర రసాలు, పుచ్చకాయ, అల్లం రసం పానీయం, దానిమ్మ, ద్రాక్ష రసాలు, జ్యూస్‌లు, ఐస్ క్రీములు వంటివి కూడా ఇళ్లలో తయారు చేసుకుని సేవించాలి. వేసవిలో దుస్తులు ధరించడం కూడా ప్రత్యేకంగా ఉండాలి. నూలు దుస్తులు వాడటం సరైంది. పిల్లలకైతే నూలు దుస్తులు వేయడం తప్పదు కాక తప్పదు. ముదురురంగు, మందపాటి వస్త్రాలు, దుస్తులు వాడొద్దు. పాలిస్టర్, సింథటిక్ అసలు వాడకూడదు. లేత రంగులవి, తెల్లని కాటన్ దుస్తులే వేసవికి సరిగ్గా సరిపోతాయి



# టాలీవుడ్ స్టార్స్ ఫోన్స్ ట్యాప్

హైదరాబాద్: తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రతిపక్ష నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాప్ అయ్యాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు కూడా తీసుకుంటోంది ప్రభుత్వం. ఇప్పటికే పలువురిని విచారిస్తున్నారు. రాజకీయ కోణం పక్కనబెడితే.. సినిమా వాళ్ల ఫోన్ల ట్యాపింగ్ ఇండస్ట్రీలో కలకలం రేపుతోంది. సినీ తారల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారు..? చేసి ఆ సమాచారాన్ని ఎవరికి అందజేశారు..? అసలు ఎందుకు చేయాల్సి వచ్చింది.. అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా సినీ హీరోయిన్లకు సంబంధించి.. రకుల్ ప్రీత్ సింగ్, సమంత లాంటి ప్రముఖ హీరోయిన్ల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు తెలుస్తోంది. దాంతో పాటు మరికొంతమంది తారల ఫోన్లూ ట్యాప్ అయినట్లు సమాచారం. వారిలో హీరోయిన్లు పూజా హెగ్డే, అనుష్క, తమన్నా.. హీరోలు నాగార్జున, మహేష్‌బాబు, జూనియర్ ఎన్టీఆర్‌ల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు.. అధికారులు తమకు అందిన సమాచారాన్ని బట్టి నిర్ధారించుకున్నట్లు తెలుస్తోంది. అసలు సినీ తారల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశారన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ట్యాప్ చేసిన సమాచారాన్ని సేకరించి దాని ద్వారా ఎలాంటి ప్రయోజనాలు పొందారు..? సినీ తారల సంభాషణలు విన్న తర్వాత వాటితో ఏం చేశారు..? అన్న ఆలోచనలు ప్రతి ఒక్కరి మదిలో మెదులుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీని ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కుదిపేస్తోంది. ఇప్పటికే డ్రగ్స్ వ్యవహారం టాలీవుడ్‌ను కుదిపేస్తున్న నేపథ్యంలో.. తాజా ఫోన్ ట్యాపింగ్ అగ్రశ్రేణి హీరో హీరోయిన్ల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఇప్పటికే ప్రణీత్ రావు తీగ లాగితే డొంక కదిలిన సంగతి తెలిసిందే. తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు.. ఇలా పెద్ద తలకాయలన్నీ బయటకొస్తున్నాయి. వీరంతా ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. వీరంతా విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడిస్తున్నారు. ఈ క్రమంలో దానికి సంబంధించి డబ్బుల వ్యవహారాలు, ఒక పార్టీకి లబ్ధి చేకూర్చే వ్యవహారం, ప్రత్యర్థుల ఫోన్లు విని వాళ్లకు సంబంధించి కార్యకలాపాలను కట్టడి చేయడం, వ్యాపారులకు సంబంధించిన లావాదేవీల అంశాలను సేకరించి.. అందులో అధికారులు వేలుపెట్టి డబ్బులు వెనకేసుకున్నారన్న ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఏం తేలబోతుంది..? ఏం జరగబోతుంది..?

అన్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ముఖ్యంగా టాలీవుడ్‌కు సంబంధించిన ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు..? ఏం జరగబోతుందన్న ఉత్కంఠ నెలకొంది. ప్రధానంగా అగ్రశ్రేణి తారల ఫోన్లనే ఎందుకు ట్యాప్ చేశారన్నది తేలాల్సి ఉంది. దాంతో పాటు టాలీవుడ్‌లో ఇంకా ఎవరెవరి ఫోన్లు ట్యాప్ చేశారు..? అసలు ఏం జరిగింది..? ఆ సమాచారాన్ని ఏం చేశారు..? ఫోన్ ట్యాప్ చేసిన తర్వాత దాన్ని ఏరకంగా వినియోగించారు..? దాని ద్వారా వాళ్లను అనుకూలంగా ఎలా మార్చుకున్నారు..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. పోలీసుల విచారణలో మున్ముందు కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే విచారణలో రోజుకో కొత్త సంచలన విషయం బయటపడుతోంది. అయితే ఫోన్ ట్యాపింగ్‌లో మున్ముందు టాలీవుడ్ తారల విషయం ప్రధానాంశంగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# డెడ్ స్టోరేజీకి చేరిన ప్రాజెక్టులు

హైదరాబాద్: తెలంగాణలో కరువు తీవ్ర సమస్యగా మారుతుంది. 2023 అక్టోబర్ నుంచి తీవ్ర వర్షాభావం వెంటాడుతోంది. సాధారణంగా కురవాల్సిన వర్షపాతంతో పోలిస్తే 56.7% లోటు ఉండటంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. నిరుడు సాధారణ వర్షపాతంతో పోలిస్తే 53% అధికంగా వర్షాలు కురిశాయి. ఈ ఏడాది సాధారణ వర్షపాతంతో పోలిస్తే 5% అధిక వర్షపాతం కనిపించినా.. అక్టోబర్ నుంచి ఆశించినట్లుగా వర్షాలు లేకపోవడం ఇప్పుడు ఆందోళనకరంగా మారింది. 2023 అక్టోబర్ నుంచి 2024 మార్చి నెలాఖరు వరకు సాధారణంగా 136.9 మి.మీల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 59.2 మి.మీ.ల వర్షపాతం మాత్రమే రికార్డయింది. ప్రాజెక్ట్‌లలో కూడ నీళ్లు లేక డెడ్ స్టోరేజికి చేరుతున్నాయి. రిజర్వాయర్లు డెడ్ స్టోరేజీలకు చేరడం అన్నదాతలను ఆందోళనలో పడేస్తోంది. దీనిపై ఫోకస్ చేసిన ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య వస్తే ఏలా అనే అంశంపై సుదీర్ఘంగా సమీక్ష చేశారు సీఎం రేవంత్. బెంగళూరు దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు అధికారులు. అన్ని రిజర్వాయర్లలో నీటి మట్టం గణనీయంగా తగ్గుముఖం పట్టింది?. కృష్ణా, గోదావరి బేసిన్లలో రాష్ట్రంలో ఉన్న 14 ప్రధాన రిజర్వాయర్లు దాదాపు డెడ్ స్టోరేజీకి చేరుకున్నాయి. వర్షాలు లేకపోవటంతో భూగర్భ జల మట్టం కూడా అడుగంటింది. మార్చి నెలలో గత ఏడాదితో పోలిస్తే దాదాపు 2.5 మీటర్లు లోతుకు చేరింది. కృష్ణా బేసిన్లోని జూరాలలో ప్రస్తుతం 154.05 టీఎంసీల ఇన్ ఫ్లో ఉంది. శ్రీశైలంలో ప్రస్తుతం 34.38 టీఎంసీల నీటి నిల్వలున్నాయి. నాగార్జునసాగర్ లో ప్రస్తుతం 137.52 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. నాగార్జునసాగర్ కింద 2024 రబీ సీజన్లో 6 లక్షల ఎకరాల పంటల సాగుకు 50 టీఎంసీల నీళ్లు అవసరం. ఇక్కడ ఏడాది పొడవునా అందుబాటులో ఉన్న నీళ్లు 35 టీఎంసీలు. అందులో నుంచి 27 టీఎంసీల నీటిని గత ప్రభుత్వం వానాకాలంలోనే కాల్వలకు విడుదల చేసింది. మిగిలిన 8 టీఎంసీలు పంటలకు సరిపోదని ఇరిగేషన్ శాఖ చెబుతోంది. ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే సాగర్ కింద ఆయకట్టు రైతులకు నీళ్లివ్వలేమని స్పష్టం చేసిందఅటు గోదావరి పరిధిలోని ఎస్సారెస్పీకి 2023?24లో వచ్చిన సగటు ఇన్ఫ్లో 205.75 టీఎంసీలు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 7.85 టీఎంసీల నీళ్లున్నాయి. మొత్తం 20.1 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యమున్న ఈ ప్రాజెక్టులో గత ఏడాది ఇదే టైమ్ లో 12.26 టీఎంసీలున్నాయి. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ మట్టం 485.56 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం 466.79 అడుగులుగా ఉన్నాయి. హైదరాబాద్ జంట నగరాల తాగునీటిపై కూడా ఫోకస్ చేసింది ప్రభుత్వం. ప్రస్తుతానికి హైదరాబాద్ కు తాగునీటిని సరఫరా చేసే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, సింగూరు, మంజీరా, అక్కంపల్లి.. మొత్తం అయిదు రిజర్వాయర్లలో 25.38 టీఎంసీల నీళు న్నాయి. ఈ అయిదు రిజర్వాయర్ల ఫుల్ ట్యాంక్ సామర్థ్యం 39.783 టీఎంసీలు. కానీ ఇప్పుడు నీళ్లు తక్కువగా ఉండటం వల్ల దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించి జంట నగరాల నీటి సప్లై లో ఎలాంటి అవంతరాలు రావొద్దని ఇప్పటికే అధికారులకు సూచించింది ప్రభుత్వం. బెంగళూరు పరిస్థితి హైదరాబాద్‌లో తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు అధికారులు. కరువు పరిస్థితులపై దృష్టి సారించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రిజర్వాయర్ల నీటిస్థాయిలు, వివరాలతో నివేదిక తెప్పించుకుంది. నీటి ఎద్దడిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి పీక్ సమ్మర్‌ను హ్యాండిల్ చేయడంతో పాటుగా, పంటలకు అవసరమైన నీళ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అటు తాగునీటి కోసం ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశారు అధికారులు.

# ఈ ఏడాది పొడుగునా 'ఎన్నికల కోడ్'

**- అభివృద్ధి, సంక్షేమంపై ప్రభావం**
**- ఇప్పటికే రాజ్యసభ పూర్తి**
**- లోక్‌సభకు పోటాపోటీ**
**- ఎమ్మెల్సీ, స్థానిక సంస్థలకు కూడా**


హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఈ సంవత్సరం అత్యధిక కాలం కొనసాగనుంది. పలు రకాల ఎన్నికలే ఇందుకు దోహదం చేస్తున్నాయి. లోక్‌సభ, రాజ్యసభ, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీపీ, జెడ్పీటీసీలకు ఈ ఏడాదిలో ఎన్నికలు జరగ నున్నాయి. ఇప్పటికే మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం విదితమే. కాంగ్రెస్ రెండు, బీఆర్ఎస్ ఒక స్థానాన్ని ఎమ్మెల్యేల కోటాలో గెలుచుకున్న సంగతి తెలిసిందే. సంతోష్ కుమార్, వి.రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్ స్థానంలో రవిచంద్ర తిరిగి ఎన్నిక కాగా, కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ కొత్తగా ఎన్నికయ్యారు. అలాగే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల కోటా ఎన్నిక సైతం జరిగింది. ఫలితం ఇంకా ప్రకటించలేదు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మే 13న జరగనుంది. ఆ తర్వాత ఈ స్థానం ఫలితాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది. అక్కడా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. దీనిపై కూడా ఎన్నికల కోడ్ ప్రభావం పడింది. ఈనేపథ్యంలో 2024 సంవత్సరంలో ఎన్నికల కోడ్ అత్యధిక కాలం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దాదాపు ఆరు నెలలకుపైగానే ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుందని రాష్ట్ర ఎన్నికల అధికారులు చెబుతున్నారు. ఇదిలావుండగా మే 13న పార్లమెంటు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల కోడ్ జూన్ ఆరు వరకు అమల్లో ఉండనుంది. అలాగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్న సంగతీ తెలిసిందే. అక్కడ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా చేసి జనగామ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో అక్కడ ఉప ఎన్నిక అవసరమైంది. ఎమ్మెల్యేల కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు చేపట్టారు. ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ ఎన్నికయ్యారు. హైకోర్టులో కేసు పడటంతో ఆ ఎన్నికల ఫలితాలను ఇంకా ప్రకటించలేదు. ఇకపోతే స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ సైతం కీలకం కానుంది. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలు (జెడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపీటీసీ)కు జూన్ ఆరుతో పదవీకాలం ముగియనుంది. వాటికీ ఎన్నికలు చేపట్టాలి. ఇప్పటికే ఫిబ్రవరిలో పదవీకాలం ముగిసిన సర్పంచుల స్థానాల్లో ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి వచ్చిన విషయం విదితమే. 2019, జనవరిలో పంచాయతీలకు, 2019 మే లో జిల్లా పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. 2018లో తొలిసారిగా ఏర్పాటైన 4000 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించిన విషయం విదితమే. మొత్తంగా 12,751 పంచాయతీలు, 538 జెడ్పీటీసీలు, 5817 ఎంపీటీసీలకు ఎన్నికలు నిర్వహించాలి. ఈమేరకు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ఈఎన్నికల నిర్వహణ కోసం సన్నాహాలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు వీటి నిర్వహణ కోసం శిక్షణ కార్యక్రమాలు సైతం ఇప్పటికే ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికలకు చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్న తరుణంలో రాజకీయపార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈనెల 18న లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సంగతి తెలిసిందే. వరుస ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎన్నికల కోడ్ ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# ఎన్నికలబాండ్ల రహస్యాన్ని చెప్పలేం

**- ఆర్టీఐ కార్యకర్తకు ఎస్‌బీఐ స్పష్టీకరణ**
**- రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొన్నా..అధికారుల నిర్లక్ష్యతీరు**

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల విక్రయాలు, బాండ్లను నగదు రూపంలోకి మార్చుకోవడానికి అనుసరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ), పద్ధతులను వెల్లడించడానికి ఎస్‌బీఐ తిరస్కరించింది. వాణిజ్యపరమైన రహస్యాల కిందకు ఈ సమాచారం వస్తుందంటూ దాన్ని బహిర్గతం చేయడానికి నిరాకరించిందని ఆర్టీఐ సమాచారం తెలియచేసింది. బాండ్లకు సంబంధించి ఎస్‌బీఐ అధికారిక శాఖలకు జారీ చేసిన ఆదేశాలు, పద్ధతుల వివరాలను తెలియచేయాల్సిందిగా కోరుతూ సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద పారదర్శకత కోసం పోరాడే కార్యకర్త అంజలి భరద్వాజ్ దరఖాస్తు పెట్టుకున్నారు. దానిపై ఎస్‌బీఐ పై సమాధానం ఇచ్చింది.

2018 నుంచి ప్రతీసారీ బాండ్లకు సంబంధించి జారీ చేసిన ఆదేశాలన్నీ అంతర్గత ఆదేశాలని వాటిని కేవలం అంతర్గత పంపిణీ కోసమే ఉపయోగిస్తామని అంతేకానీ వాటిని వెల్లడించలేమని తెలిపింది. ఆర్టీఐ సెక్షన్ 8(1) (డి) కింద వాటికి మినహాయింపు వుంటుందని ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి కన్నబనాబు చెప్పారు. దీనిపై అంజలి భరద్వాజ్ స్పందిస్తూ, ఈ పథకమే రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ అన్ని వివరాలను వెల్లడించాలని సుప్రీం ఆదేశించినప్పటికీ ఇంకా కీలక సమాచారాన్ని ఇవ్వడానికి ఎస్‌బీఐ తిరస్కరించడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.




# కూలీలు ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మల్హర్ రావు: జాబ్ కార్డున్న ప్రతి కూలీ ఉపాధిహామీ పథకాన్ని సద్వినియొగం చేసుకోవాలని ఉపాధిహామీ పథకం మండల ఏపీఓ గిరి హరీష్ సూచించారు. బుధవారం మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో చెరువు పూడికతీత పనులు పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన కల్పించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 రోజుల పాటు ఉపాధిహామీ కూలి పనులు ప్రతి ఒక్కరికి నూతనంగా లభించడం జరుగుతుందన్నారు. కొలతల ప్రకారం పనిచేస్తే ఈ ఆర్థిక సంవత్సరం, కూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుండి రూ.300 వరకు అనగా రూ.28 పెరగడం జరిగిందన్నారు. ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొనీ, ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉపాధిహామీ కూలి పనులకు వెళ్లాలని కూలీలకు ఏపీఓ అవగాహన కల్పించారు. ప్రతి ఉపాది కూలి వంద రోజులు



పని చేస్తే రోజుకు రూ.300 చొప్పున రూ.30,000 వెలు పొందవచ్చున్నారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, మేట్స్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఆ కేసుల పైనే దృష్టి పెట్టండి

**- దర్యాప్తు సంస్థలకు సీజేఐ హితవు భారం పెరుగుతోందని వ్యాఖ్య**

న్యూఢిల్లీ : దేశ భద్రతతో ముడిపడిన కేసులు, జాతికి వ్యతిరేకంగా జరిగే నేరాలపై మాత్రమే దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ హితవు పలికారు. సోదాలు, జప్తులకు సంబంధించిన అధికారాలకు, గోప్యత హక్కులకు మధ్య సమతూకం పాటించాలని సూచించారు. సీబీఐ రైజింగ్ డే సందర్భంగా ఆయన డీపీ కోహ్లీ స్మారకోపన్యాసం ఇస్తూ సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తుండడంతో నేరాల సంఖ్య కూడా పెరుగుతోందని,

ఈ పరిణామం దర్యాప్తు సంస్థలకు సవాలుగా పరిణమించిందని చెప్పారు. 'సీబీఐ అవినీతి నిరోధక దర్యాప్తు సంస్థ. అయితే దాని పరిధి ఇప్పుడు విస్తరించింది. క్రిమినల్ కేసులను కూడా విచారిస్తోంది. దీనివల్ల సీబీఐ బాధ్యత మరింత పెరిగింది' అని అన్నారు. చివరికి రూ.300 కంటే తక్కువ మొత్తంలో సంబంధమున్న కేసులను కూడా దర్యాప్తు సంస్థలు విచారించాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. 'కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశ భద్రతకు సంబంధించిన అంశాలు, దేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆర్థిక నేరాలపై మాత్రమే దృష్టి సారించాలి' అని చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. విచారణ ప్రక్రియను డిజిటలీ కరించాలని ఆయన ప్రతిపాదించారు. ముందుగా ఎఫ్ఐఆర్ నమోదుతో దీనిని ప్రారంభించాలని చెప్పారు. కేసుల భారం పెరుగుతున్న నేపథ్యం లో సాంకేతికతను అందిపుచ్చుకుంటే జాప్యాన్ని తగ్గించవచ్చునని అన్నారు.



# ఏప్రిల్ 11న రిలీజ్ అవుతున్న 'గీతాంజలి మళ్లీ వచ్చింది'

ఏప్రిల్ 11న రిలీజ్ అవుతున్న 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' మూవీ మాకెంతో స్పెషల్.. మంచి ధమ్ బిర్యానీలా ఉంటుంది: కోన వెంకట్



అందాల నటి అంజలి 'గీతాంజలి' ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం "గీతాంజలి మళ్లీ వచ్చింది" చిత్రం మీద అందరి దృష్టి పడింది. ఈ చిత్రాన్ని శివ తుర్లపాటి దర్శతక్వంలో ఓ.ఎం సినిమాస్‌తో కలిసికోన ఫిల్మ్ కార్పొరేషన్‌పై కోన వెంకట్ నిర్మించారు. అంజలికి ఇది 50వ చిత్రం.దీంతో ఈ చిత్రం ఆమెకు ప్రత్యేకంగా మారింది. హారర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'గీతాంజలి మళ్లీ వచ్చింది' చిత్రాన్ని ఏప్రిల్ 11న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా..

ఎడిటర్ ఛోటా కె.ప్రసాద్ మాట్లాడుతూ "అంజలిగారికి ముందుగా కంగ్రాట్స్ చెబుతున్నాను. ఈ సినిమా తర్వాత ఆమె 50 నుంచి డబుల్ సెంచరీ వరకు వెళ్లిపోతుంది. అలాగే కోనగారి స్టైల్లో తెరకెక్కిన గీతాంజలి. డైరెక్టర్శివ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఇది టీమ్ అందరికీ కొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తుంది" అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ ప్రవీణ్ లక్కరాజు మాట్లాడుతూ "గీతాంజలి మళ్ళీ వచ్చింది.. డబుల్ ఎంటర్‌టైనర్, డబుల్ హారర్ ఎలిమెంట్స్‌తో మెప్పిస్తుంది. చాలా రోజుల నుంచి బ్యాగ్రౌండ్ స్కోర్ మీద వర్క్ చేస్తున్నాను. అందరికీనచ్చుతుందని నమ్మకంగా ఉన్నాం. అంజలిగారి 50వ సినిమా అని స్పెషల్ సాంగ్ చేశాం. త్వరలోనే సినిమా విడుదలవుతుంది" అన్నారు.

చిత్ర దర్శకుడు శివ తుర్లపాటి మాట్లాడుతూ "గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుంది. సినిమా అంతకు మించి ఉంటుంది. అందరి సపోర్ట్‌తో ఇక్కడి వరకు చేరుకున్నాం. అంజలిగారికి ఇది 50వసినిమా. ఆమెకు ఈ సందర్భంగా అభినందనలు. శీనన్న, రాజేషన్న, శంకర్, యాదంరాజు సహా అందరికీ థాంక్స్. ఎడిటర్ ఛోటా కె.ప్రసాద్, ప్రవీణ్ లక్కరాజు మంచి మ్యూజిక్ తో పాటు మంచి బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. ఏప్రిల్ 11న మూవీ రిలీజ్. సినిమా చూసి ఎంకరేజ్ చేస్తారని భావిస్తున్నాం" అన్నారు.

షకలక శంకర్ మాట్లాడుతూ "ప్రవీణ్ లక్కరాజు చక్కటి సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. గీతాంజలి సినిమా వచ్చి పదేళ్లు అవుతుంది. ఆ సినిమా అందరి మనసుల్లో అలాగే ఉ ండిపోతుందనటంలో సందేహంలేదు. ఇప్పుడు గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమాకు చాలా రిస్క్ చేశాం. ఏప్రిల్ 11న రాబోతున్న ఈ సినిమాను అందరూ పెద్ద సక్సెస్ చేయాలి. అంజలికి ఇది 50వ సినిమా. చాలా పెద్ద హిట్ చేసి ఆమెకుగుర్తుండిపోయేలా మంచి గిఫ్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను" అన్నారు.

సత్యం రాజేష్ మాట్లాడుతూ "గీతాంజలి సినిమాకు సీక్వెల్‌గా గీతాంజలి మళ్ళీ వచ్చింది సినిమాను తీస్తారని అనుకోలేదు. సినిమా చాలా బాగా వచ్చింది. మళ్లీ మా అందరికీ చాలా మంచి పేరు తీసుకొచ్చే సినిమాఅవుతుంది. ఈ సీక్వెల్ తొలి పార్ట్ కంటే సెకండ్ పార్ట్ ఇంకా బాగా భయపెడుతుంది, నవ్విస్తుంది. అంజలికి 50వ సి?నిమా ఇది. ఈ వయసలోనే ఆమె 50 సినిమాలను చేయటం అనేది గొప్ప విషయం. మరో పదేళ్లలోఆమె మరో 50-100 సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. కోన వెంకట్‌గారికి అభినందనలు" అన్నారు.

శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఈ మూవీలో నాది కోనగారి క్యారెక్టర్. నా పేరు చెనక్కాయల శీను. ఆయనలాగానే ఈ సినిమాలో కష్టపడుతుంటాను. గీతాంజలి సినిమాతో మా అందరికీ ఓ మెట్టు ఎక్కే అవకాశం దక్కింది.ఇప్పుడు గీతాంజలి మళ్ళీ వచ్చింది చిత్రంతో మరో మెట్టు ఎక్కే అవకాశం దక్కింది. అంజలిగారికి అభినందనలు. తను 50 సినిమాలు పూర్తి చేయటం గొప్ప విషయం. ఏప్రిల్ 11న మూవీ రిలీజ్ అవుతుంది. సినిమాను చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాం. డైరెక్టర్ శివగారికి, ఎడిటర్ గారికి, మ్యూజిక్ డైరెక్టర్ గారు సహా అందరరికీ థాంక్స్" అన్నారు.

చిత్ర సమర్పకుడు కోన వెంకట్ మాట్లాడుతూ "గీతాంజలి మాకెంతో స్పెషల్ మూవీ. గీతాంజలి మళ్ళీ వచ్చింది ఇంకా చాలా స్పెషల్ మూవీ. ఎందుకంటే ఇది అంజలికి 50వ సినిమా. ఆమెను అభినందించాల్సిందే. ఓతెలుగు అమ్మాయి 50 సినిమాలు చేయడటమంటే గొప్ప విషయం. ఇప్పుడింకా గొప్పగా రాబోతుంది. గీతాంజలి ఐడియాను నా దగ్గరకు తెచ్చింది శ్రీనివాస్ రెడ్డినే. ఆ సినిమా సక్సెస్ మా టీమ్‌ను కలిపింది. నేను 55సినిమాలకు రైటర్ గా వర్క్ చేశాను. అన్నింటినీ ప్రేక్షకులు ఆదరించారు. ఈ సినిమాను నెక్ట్స్ లెవల్ కు తీసుకెళ్లింది మాత్రం భాను, నందు. సామజవరగమన, భైరవకోన సినిమాలకు వాళ్లు వర్క్ చేశారు. ఈ స్క్రిప్ట్ లోకీలక పాత్రను పోషించారు. కథను నేనిచ్చినా వాళ్లు దాన్ని 10 మెట్లు ముందుకు తీసుకెళ్లారు. ప్రవీణ్ లక్కరాజుని జూనియర్ తమన్ అని పిలుస్తుంటాం. మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఛోటా కె.ప్రసాద్ చాలా కీలక పాత్రనుపోషించాడు. డైరెక్టర్ శివకి ఇదొక బెస్ట్ మూవీ అవుతుంది. ఏప్రిల్ 11న మూవీని రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా సినిమాను అందరూ చూడాలని కోరుకుంటున్నాం" అన్నారు. ట్రైలర్‌లో చూసింది కొంతే.. సినిమాధమ్ బిర్యానీలా ఉంటుంది" అన్నారు.

రైటర్, దర్శకుడు బి.వి.ఎస్.రవి మాట్లాడుతూ "గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమాను నేను చూశాను. చాలా బాగా వచ్చింది. ఆ నమ్మకంతోనే ఇక్కడకు వచ్చాను. తొలి సినిమాలో ఎలా ఉందో 50 సినిమాలుపూర్తయినప్పటికీ అలాగే ఉంది. చాలా కష్టపడే నటి. తను ఇండస్ట్రీలో ఇంకా గొప్ప స్థాయికి ఎదుగుతుంది. ప్రవీణ్ లక్కరాజు అందించిన మ్యూజిక్, బ్యాగ్రౌండ్ స్కోర్ అన్నీ నెక్ట్స్ లెవల్ లో ఉంటుంది. సినిమా గ్రాండ్ సక్సెస్‌అవుతుంది. శివ తుర్లపాటికి అభినందనలు. ఛోటా కె.ప్రసాద్ సహా టీమ్ కి ఆల్ ది బెస్ట్" అన్నారు.

డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ "శివ తుర్లపాటిగారి వల్లనే నా సినీ జర్నీ మొదలైంది. ఆయనే నన్ను కోనగారికి పరిచయం చేశారు. ఇప్పుడు శివ డైరెక్టర్ గా మారాడు. తను వరుస బెట్టి సినిమాలు చేయాలనికోరుకుంటున్నాను. అంజలిగారి 50వ సినిమా ఇది. ఈ విషయం తెలిసి నాకు ఆశ్చర్యం వేసింది. ఇప్పట్లో ఓ తెలుగు అమ్మాయి ఇన్ని సినిమాలు చేయటం గొప్ప విషయం. ఆమె ఎన్నో డిఫరెంట్ సినిమాలు, రోల్స్చేశారు. గీతాంజలి పదేళ్ల ముందు ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు సీక్వెల్ గా గీతాంజలి మళ్ళీ వచ్చింది రిలీజ్ అవుతుంది. సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారనటంలో సందేహం లేదు. ఈ సినిమాతో శివనుఇంట్రడ్యూస్ చేసిన కోనగారికి ఈ సినిమా సక్సెస్ కొత్త ఎనర్జీని ఇవ్వాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత డివివి.దానయ్య మాట్లాడుతూ "గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. గీతాంజలి కంటే గీతాంజలి మళ్ళీ వచ్చింది పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. కోన వెంకట్ గారికి ఈసినిమాతో చాలా మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

అంజలి మాట్లాడుతూ "గీతాంజలి మళ్ళీ వచ్చింది' ట్రైలర్ చాలా బాగా వచ్చింది. సినిమా దీని కంటే వంద రెట్లు బావుంటుంది. నా 50వ సినిమా ఎంతో స్పెషల్ గా ఉండాలని అనుకున్నాను. ఆ కోరిక గీతాంజలిమళ్ళీ వచ్చిందితో తీరింది. నా ఎంటైర్ టీమ్ మనసు పెట్టి ఈ మూవీ చేశారు. అందరూ ఎంటర్ టైన్ కావాలనే ఉద్దేశంతోనే సినిమా చేశాం. కోన వెంకట్ గారికి థాంక్స్. స్పెషల్ సాంగ్ కూడా చిత్రీకరించాం. త్వరలోనే దాన్నిరిలీజ్ చేస్తాం. ఏప్రిల్ 11న మూవీ రిలీజ్ అవుతుంది. కామెడీ, హారర్ ఎలిమెంట్స్ ను మిక్స్ చేసి చేసిన సినిమా. సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్" అన్నారు.

నటీనటులు: అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, అలీ, బ్రహ్మాజీ, రవిశంకర్, రాహుల్ మాధవ్ తదితరులు.

# జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ 'డియర్' నుంచి భలే వెడ్డింగ్ పాట విడుదల




జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న కామెడీ ఫ్యామిలీ డ్రామా 'డియర్'. ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్మెగ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర పై వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి, జి పృథ్వీరాజ్ నిర్మించారు. తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న విడుదల కానుండగా, తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది. తాజాగా డియర్ నుంచి భలే వెడ్డింగ్ పాటని విడుదల చేశారు. ఈ చిత్రానికి మ్యూజిక్ కూడా అందిస్తున్న జివి ప్రకాష్ కుమార్ ఈ పాట ని ఫుట్ ట్యాపింగ్ వెడ్డింగ్ నెంబర్ గా కంపోజ్ చేశారు.రాకేందు మౌళి లిరిక్స్ అందించిన ఈ పాటని నారాయణన్ రవిశంకర్, సిందూరి విశాల్ గ్రేస్ ఫుల్ గా ఆలపించారు. ఈ పాటలో జివి ప్రకాష్ కుమార్, ఐశ్వర్య రాజేష్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ గా వుంది. ఈ వెడ్డింగ్ నెంబర్ లో వారి డ్యాన్స్ మూమెంట్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలు చేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. హ్యూజ్ థియేట్రికల్ చైన్ బిజినెస్లు ఉన్న ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్ సంస్థల బ్యాకింగ్ తో ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో చాలా గ్రాండ్ గా విడుదల కానుంది.డియర్లో కాళి వెంకట్, ఇళవరసు, రోహిణి, తలైవాసల్ విజయ్, గీతా కైలాసం, నందిని ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు. జగదీష్ సుందరమూర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# తల్లిదండ్రులపై గ్యాంగ్ వార్

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా నార్సింగిలో దారుణం జరిగింది. తమ కూతురితో అసభ్యంగా ప్రవర్తించిన యువకున్ని ప్రశ్నించిన తల్లిదండ్రులపై ఓ గ్యాంగ్ దాడికి పాల్పడింది. ఈ క్రమంలో ఆ గ్యాంగ్ లోని ఓ నిందితుడు యువతి తండ్రి గొంతు కోశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమలినగర్ లో ఓ యువతి దుకాణానికి వెళ్లగా.. సురేష్ అనే యువకుడు ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. హోలీ రోజు తప్పించుకున్నావంటూ.. ఆమెపై నీళ్లు పోశాడు. అతడి నుంచి ఎలాగోలా తప్పించుకున్న యువతి ఏడుస్తూ ఇంటికి వెళ్లి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో ప్రశ్నించేందుకు వెళ్లిన తల్లిదండ్రులపై సురేశ్ గ్యాంగ్ దాడికి పాల్పడింది. అనంతరం సురేష్ స్నేహితుడు కత్తితో యువతి తండ్రి గొంతు కోశాడు. అడ్డువచ్చిన యువతి తల్లిపైనా దాడికి పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దీనిపై కేసు నమోదు చేశారు. సురేష్ తో పాటు అతని గ్యాంగ్ ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. నిందితుల నుంచి 4 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.అటు, ఆస్తి తగాదాల విషయంలో ఓ కొడుకు కన్న తండ్రి గొంతు కోశాడు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం బీరెల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని కుమారుడు రమేష్ తాగుడుకు బానిసై తండ్రి పేరుపై ఉన్న రెండెకరాలు భూమి అమ్ముకున్నాడు. ఇప్పుడు ఇంటిని కూడా అమ్మాలని తండ్రిపై ఒత్తిడి తెచ్చాడు. దీనిపై వారు ససేమిరా అనగా.. తండ్రి గొంతు కోశాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు విషయం తెలపగా.. అనంతయ్యను వికారాబాద్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆస్తి కోసం కొడుకు రమేష్.. తండ్రి గొంతు కోశాడని కుటుంబీకులు ఆరోపించారు.

# కోర్టుకు అక్షరాలా 1460 కోట్ల రూపాయలు జరిమానా చెల్లించిన ట్రంప్



న్యూ డిల్లీ : అమెరికా అధ్యక్ష పీఠాన్నిరెండోసారి దక్కించుకునేందుకు పోటీ పడుతున్న డొనాల్డ్ ట్రంప్ కోర్టుకు భారీ మొత్తంలో బాండ్ సమర్పించారు. తద్వారా తనకు విధించిన 454 మిలియన్ డాలర్ల జరిమానా విషయంలో కోర్టు తదుపరి చర్యలు తీసుకోకుండా జాగ్రత్త పడ్డారు.

ఇంతకీ ట్రంప్ కోర్టుకు సమర్పించిన బాండ్ విలువ ఎంతంటే? అక్షరాలా 1460 కోట్ల రూపాయలు (175 బిలియన్ డాలర్లు).ట్రంప్ తన ఆస్తుల విలువను ఎక్కువగా చూపించి బీమా సంస్థలను, బ్యాంకులను బురిడీ కొట్టించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. న్యూ యార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్ వేసిన ఈ కేసులో ట్రంప్ కు కోర్టు 454 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. దీనిపై అప్పీలుకు వెళ్లాలంటే కోర్టు హామీ కింద 175 మిలియన్ డాలర్లు బాండ్ రూపంలో సమర్పించాలని ఆదేశించింది. పైకోర్టులో ట్రంప్ దోషిగా తేలితే ఈ డబ్బు ఆయనకు తిరిగిరాదు సరికదా కింది కోర్టు విధించిన 454 మిలియన్ డాలర్లనూ చెల్లించవలసి ఉంటుంది.

# భరతనాట్యం' అందరూ ఎంజాయ్ చేసే మంచి కమర్షియల్ ఎంటర్ టైనర్

క్రైమ్ కామెడీ చాలా హిలేరియస్ గా వుంటుంది: హీరో సూర్య తేజ ఏలే

సూర్య తేజ ఏలే డెబ్యు మూవీ 'భరతనాట్యం'. దొరసాని ఫేమ్ కెవిఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు. మీనాక్షి గోస్వామి కథానాయిక. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేశాయి. వేసవి కానుకగా ఏప్రిల్ 5న విడుదలకు కానుంది. నేపథ్యంలో హీరో సూర్య తేజ ఏలే విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

హీరో కావాలనే స్ఫూర్తి ఎప్పుడు.. ఎలా మొదలైయింది?

-నిజానికి నేను హీరో కావాలని అనుకోలేదు. చిన్నప్పటి నుంచి సినిమాల్లో కి రావాలి, డైరెక్షన్ చేయాలనే ఆసక్తివుండేది. కాలేజ్ పూర్తయిన తరవాత రచనపై ఆసక్తి ఏర్పడింది. కథలు రాయడం, నెరేట్ చేయడం.. ఇలా స్ట్రగులింగ్ లో వున్న సమయంలో హితేష్ గారికి నేను చెప్పిన కథ నచ్చింది. తర్వాత దర్శకుడు కెవిఆర్ మహేంద్ర గారికి కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. ఈ సినిమాకి మీరు డైరెక్షన్ చేస్తే బావుంటుంది కోరాను. కథ నచ్చి అంగీకరించారు. కథ రాసినప్పుడు నేను హీరోగా చేస్తానని అనుకోలేదు. నిజానికి ఇందులో నా పాత్ర ఏ కొత్త నటుడు చేసినా బావుంటుంది. దర్శకుడు, నిర్మాతలు ఈ పాత్ర నేను చేస్తే బావుంటుందని సమిష్టి నిర్ణయం తీసుకున్న తర్వాత చేయడం జరిగింది. అజయ్ ఘోష్, టెంపర్ వంశీ, వైవా హర్ష పాత్రలు రాసినప్పుడే వారినే అనుకున్నాను. వారి పాత్రలు చాలా డిఫరెంట్ గా వుంటాయి. డీవోపీ వెంకట్ చాలా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. వివేక్ సాగర్ గారు రావడంతో సినిమా స్కేల్ మరింత గా పెరిగింది.

దర్శకుడిగా కెవిఆర్ మహేంద్ర గారికే ఈ కథ చెప్పడానికి కారణం?

-కెవిఆర్ మహేంద్ర గారితో పరిచయం వుంది. నేను ఆయనకు ఒక డ్రాఫ్ట్ స్క్రిప్ట్ ఇచ్చాను. అది ఆయనకు నచ్చింది. అప్పటికే ఆయన క్రైమ్ జోనర్ లో ఓ కథ అనుకుంటున్నారు. ఈ కథ ఆయనకు నచ్చుతుందనే నమ్మకంతో చెప్పాను. నా నమ్మకం నిజమైయింది. ఆయనకి నచ్చింది. కెవిఆర్ మహేంద్ర గారు చాలా క్లోజ్ గా వుంటారు. చాలా కామ్ గా వుంటారు. చాలా ఫ్రీడం ఇస్తారు. ఐడియాలని చాలా స్వేచ్ఛగా షేర్ చేసుకుంటారు. సినిమాని చాలా అద్భుతంగా తీశారు.

'భరతనాట్యం' ఆలోచన ఎప్పుడు జనరేట్ అయ్యింది ? ఇది ఫిక్షనల్ నా ?

-'భరతనాట్యం' ఫిక్షనల్ స్టోరీ. కానీ రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకునేలా వుంటుంది. ఒక మనిషి షార్ట్ కట్ లో వెళితే ఏం జరుగుతుందనేది ఈ సినిమా పాయింట్. పర్శనల్ గా ఫీలైన స్ట్రగుల్స్ ని కామికల్ గా చేసి రాసింది. కమర్షియల్ గా చాలా మంచి ఎంటర్ టైనర్.

'భరతనాట్యం' పేరు పెట్టడానికి కారణం ?

-ఈ కథకు 'భరతనాట్యం' పర్ఫెక్ట్ టైటిల్. అది ఎలా అనేది సినిమా చూస్తున్నపుడు తెలుస్తుంది.

నటనలో శిక్షణ తీసుకున్నారా?

-వినయ్ వర్మ గారి దగ్గర యాక్టింగ్ కోర్స్ చేశాను. ఏడాది పాటు అన్నపూర్ణలో ఫిల్మ్ కోర్స్ చేశాను.

మీ నేపథ్యం గురించి ?

-మా నాన్న గారు (ధని ఏలే) సినీ పరిశ్రమలో పాతికేళ్ళుగా పబ్లిసిటీ డిజైనర్ గా పని చేస్తున్నారు. నేను పెయింటింగ్ లో ఫైన్ ఆర్ట్స్, మాస్టర్స్ చేశాను. సినిమా టైటిల్స్ రాస్తుంటాను. డిజైనింగ్, ఎడిటింగ్ లో అనుభవం వుంది. కోవిడ్ తర్వాత రైటింగ్ లోకి వచ్చాను.

ఇందులో హీరోయిన్ కి ఎలాంటి ప్రాధాన్యత వుంటుంది ?

-ఇది లవ్ స్టోరీ కాదు. అన్ని పాత్రలు సమానంగా వుంటాయి. హీరోయిన్ పాత్ర మాత్రం కథలో కీలక పాత్ర పోషిస్తుంది.

మీరు కాకపోతే ఈ సినిమాలో హీరోగా ఎవరు బావుంటారు ?

-శ్రీవిష్ణు గారు, సందీప్ కిషన్ గారైతే బావుంటారు.

క్రైమ్ కామెడీల్లో ఈమధ్య అడల్ట్ కంటెంట్ వస్తుంది. ఈ విషయంలో మీరు తీసుకున్న జాగ్రత్తలు ఏమిటి?

- ఇది ఫ్యామిలీ అంతా కలసి చూసేలా వుంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు.

నిర్మాతల గురించి ?

-హితేష్ గారు ముందు నన్ను మనిషిగా నమ్మారు. కథ విని సినిమా చేయాలని నిర్ణయించుకున్నారు. హితేష్, పాయల్ గారు ఇచ్చిన సపోర్ట్ ని మర్చిపోలేను. ఎక్కడా రాజీపడకుండా మంచి ప్యాడింగ్, ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమాని నిర్మించారు. ఒక చిన్న సినిమాకి ఈ స్థాయిలో పబ్లిసిటీ జరుగుతుందంటే అది నిర్మాత ప్రోత్సాహంతోనే సాధ్యపడుతుంది.



కథ రాయడం వేరు.. కథని లిరిక్ రైటర్స్ కి చెప్పడం వేరు..ఈ ప్రాసస్ గురించి చెప్పండి?

-కాసర్ల శ్యామ్ గారు, అనంత శ్రీరామ్ గారు, భాస్కర భట్ల గారు అద్భుతమైన పాటలు రాశారు. అనంత శ్రీరామ్ గారు చాలా ఫన్ పర్శన్. కథ వింటూ మాతో ట్రావెల్ అయ్యారు. భాస్కర భట్ల గారు చాలా నాలెడ్జ్ షేర్ చేశారు. ఈ ముగ్గురితో బ్యూటీఫుల్ జర్నీ. పాటలన్నీ ప్రేక్షకులని ఆకట్టుకుంటాయి.

ఫస్ట్ కాపీ చూసిన తర్వాత ఏం మనిపించింది ?

సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. వివేక్ సాగర్ గారు ట్రెండీ ఆర్ఆర్ ఇచ్చారు. ఈ స్కేల్ సినిమా తీసినందుకు చాలా ఆనందంగా వుంది. ఆడియన్స్ అంతా చాలా ఎంజాయ్ చేస్తారు.

మీ విషయంలో మీ నాన్నగారు ఆనందంగా వున్నారా ?

-నాన్నగారు చాలా ఆనందంగా వున్నారు. ఆయన కళ్ళల్లో ఆనందంగా కనిపిస్తుంది.

మీకు ఇష్టమైన రచయిత ఎవరు ?

-నాకు పర్శనల్ గా కృష్ణ వంశీగారు, త్రివిక్రమ్ గారు అంటే ఇష్టం. అలాగే చాలా మంది నుంచి స్ఫూర్తి పొందాను.

భవిష్యత్ లో రచయితగా కొనసాగుతారా నటుడిగానా ?

-సినిమాల్లో ఉందామని అనుకుంటున్నాను. అది ఎలా అయినా పర్లేదు. రచయితగా కొన్ని కథలు వున్నాయి. ఈ సినిమాతో చాలా అనుభవం వచ్చింది. చాలా నేర్చుకున్నాను. ఇవన్నీ నా తదుపరి సినిమాకి హెల్ప్ అవుతాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**